




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 23 ఏప్రిల్ 2025 పేజీలు 13


## చేవెళ్ల ప్రజలకు తుదిశ్వాస వరకు

# సేవ చేస్తా

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

-ఘనంగా ఇంద్రారెడ్డి వర్ధంతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) ః పట్లోళ్ల కుటుంబానికి రాజకీయ జీవితం ఇచ్చిన చేవెళ్ల ప్రాంత ప్రజలకు తుదిశ్వాస వరకు సేవ చేస్తామని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. దివంగత నేత మాజీ హోం మంత్రి ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలోని ఇంద్రారెడ్డి సమాధిపై పూలు వేసి కుటుంబ సభ్యులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, కోడళ్లు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పలువురు నాయకులతో కలిసి సబితారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మిగతా 2లో

## భూసమస్యల పరిష్కారానికే

# 'భూ భారతి'

- భూ వివాదాలకు భూ భారతితో పరిష్కారం వేగవంతం
- కలెక్టర్ సి నారాయణ రెడ్డి
- ధరణితో భూములు దోచుకున్నారు
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి




మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22) : రైతుల భూ సమస్యలన్నింటికీ భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దండేట్కర్ శర్వంజీ ఫంక్షన్ హాల్‌లో భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మల్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన చట్టంలోని అంశాలను క్షుణ్ణంగా రైతులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. భూ వివాదాలకు చెక్‌పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నూతనంగా భూ భారతి -2025 అనే నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో 23 సెక్షన్‌లు , 18 నిబంధనలు పొందుపరిచినట్లు తెలిపారు. గతంలో ధరణి ఉన్నప్పుడు తప్పులు దొర్లిన అంశాలపై భూ భారతి ద్వారా అప్పీల్ చేసుకోవచ్చన్నారు. అనంతరం ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ..గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి ఫోర్టల్ ద్వారా గత ప్రభుత్వంలోని పెద్దలు మాత్రమే బాగుపడ్డారని ఆరోపించారు. మిగతా 2లో

# బీజేఎంసీలో శిథిలావస్థలో రోడ్లు..!



- పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు
- నిత్యం ప్రమాదాలకు గురవుతున్నామంటూ ప్రజల ఆవేదన
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఏళ్ల తరబడి సమస్యలు ఎదుర్కొంటున్నా పట్టించుకోవడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందుతున్నారు. మిగతా 2లో

## నకిలీ బిల్లులు పెట్టి

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల సొమ్ము స్వాహా

- బాలాపూర్లోని హిరణ్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సీజ్
- సిఐడి సమచారంతో జిల్లా కలేక్టరు ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది హిరణ్య ఆస్పత్రి సీజ్


హిరణ్య హాస్పిటల్ సీజ్ చేసిన వైద్య అధికారులు.

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 22): బాలాపూర్ లోనున్న హిరణ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రినీ మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సీజ్ చేశారు. మహేశ్వరం నియోజ కవర్గంలోని మీర్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో ఉన్న హిరణ్య మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి యజ మాన్యం తప్పుడు బిల్లులు పెట్టి మిగతా 2లో

# బీజేఎంసీలో శిథిలావస్థలో రోడ్లు..!



**మొదటిపేజీ తరువాయి...** కార్పోరేషన్ పరిధిలో రోడ్ల దుస్థితి అధ్వాన్నంగా మారడంతో ప్రయాణాలు సాగించలేక ప్రయాణికులు తీవ్ర అవస్థలపాలవుతున్నారు. కార్పోరేషన్ పరిధిలోని ప్రధాన రోడ్లు రోజురోజుకు అధ్వాన్నంగా మారుతున్నాయి. ప్రయాణాలు చేయలేక నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్ల వ్యవస్థ పటిష్టంగా లేని కారణంగా నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పోరేషన్ పరిధిలోని కేంద్రీయ విహార్ నుంచి నార్సింగ్‌కు వెళ్లే ప్రధాన కూడలిలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉండటంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు అధ్వాన్నంగా మారడంతో స్థానికులు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో రోడ్ల పరిస్థితి ఇలాగే ఉందని పట్టించుకునే నాథుడు కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తును వీడి ప్రధాన రోడ్లను మరమ్మతులు చేయించి ప్రజల రాకపోకలను సులభతరం చేయాలని కోరుతున్నారు.

రోడ్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలి...

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కేంద్రీయ విహార్ నుంచి నార్సింగికి వెళ్లే ప్రధాన కూడలిలో రోడ్లు ప్రయాణాలు చేయడానికి వీలు లేకుండా తయారైందని ప్రయాణికులు, స్థానికులు తెలుపుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల్లో చలనం లేక అవస్థలకు గురవుతున్నట్లు వెల్లడించారు. రవాణా వ్యవస్థ సరిగ్గా ఉంటేనే ప్రజలు సైతం తమ కార్యకలాపాలను సాఫీగా కొనసాగిస్తారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి రోడ్ల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# మాజీ హెూంమంత్రి ఇంద్రారెడ్డికి ఘన నివాళి...

## ఇంద్ర రెడ్డి సేవలో చిరస్మరణీయం... మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి







మొయినాబాద్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 22 ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హెూంమంత్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి సేవలో చిరస్మరణీయమని మరణించి 25 సంవత్సరాలు గడుస్తున్న ఆయన జ్ఞాపకాల్లో ప్రజల్లో పదిలంగా ఉన్నాయని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అన్నారు మంగళవారం మాజీ హెూంమంత్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మండలంలోని రెడ్డిపల్లి నక్కలపల్లి రెడ్డిపల్లి లతోపాటు మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్గీయ ఇంద్రారెడ్డి చనిపోయి 25 సంవత్సరాలు గడుస్తున్న ప్రజల గుండెల్లో ఆయన జ్ఞాపకాలు పదిలంగా ఉన్నాయని రంగారెడ్డి జిల్లాలో ఇప్పుడు నా రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శమని ఆమె పేర్కొన్నారు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొర శ్రీను మాజీ ఎంపిటిసి రాజు మాజీ పిఏసిఎస్సి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి అనంత్ రెడ్డి నరోత్తం రెడ్డి జవంత్ డప్పు రాజు రాహుఫ్ మహబూబ్ షాబాద్ ప్రవీణ్ పూసల పరమేష్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాగన్నగూడ ప్రభుత్వ పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్ మేజర్ న్యూస్,( ఏప్రిల్ 22) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, డీఈఓ సుశీంద్ర రావు లు సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, పాఠశాల లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనే రాగన్నగూడ ప్రభుత్వ పాఠశాలను ఆదర్శవంతమైన పాఠశాలగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్య తక్కువ ఉండడంతో అధికారులతో మాట్లాడి త్వరలోనే ఉపాధ్యాయులను భర్తీ చేస్తామన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులను పెంచేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జగదీశ్వర్, మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ, మాజీ కౌన్సిలర్ కోశిక ఐలయ్య, నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, సామ బీం రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, బాలశివుడు గౌడ్, కొంతం వెంకట్ రెడ్డి, పూజారి శంకరయ్య, ఎల్మటి వెంకట్ రెడ్డి, గోదాస్ భద్రయ్య ముదిరాజ్, ఓర్సు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికే 'భూ భారతి'




**మొదటిపేజీ తరువాయి...** దరణి వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు గుర్తు చేశారు. ఆ ఇబ్బందుల నుండి విముక్తి కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టం -2025 ను తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనంతరెడ్డి, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఎంపిడివో బాలశంకర్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, మంచాల పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి, రాంరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగే వెంకటేష్, మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ప్రజలకు తుదిశ్వాస వరకు సేవ చేస్తా



**మొదటిపేజీ తరువాయి...** ఇంద్రారెడ్డి మరణించి గత 25సంవత్సరాలు అయిన ప్రజల్లో ఇప్పటికి చరగని ముద్రవేసుకున్నారని తెలిపారు. ఇంద్రారెడ్డిపై చూపించిన ప్రజల ఆధరబిమానలే తమకు కొండంతా బలన్ని ఇస్తుందన్నారు. తమ కుటుంబంపై చేవెళ్ల ప్రాంతం ప్రజలు చూపిస్తున్న ఆదరణ ఎప్పటికి మర్చిపోలేమన్నారు. పట్లోళ్ల కుటుంబానికి రాజకీయ జీవితం ఇచ్చారని గుర్తు చేశారు. ఇంద్రారెడిడ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈప్రాంత అభివృద్ధితో పాటు, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలందరికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు చేవెళ్ల మండల కేంద్రంలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పి.కృష్ణారెడ్డి, రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్, నియోజకవర్గం మాజీ ఇంచార్జి దేశమోళ్ల ఆంజనేయులు, చేవెళ్ల మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్లు బ్యాగరి నర్సింలు, గిరిధర్‌రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగా శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు అనంత్‌రెడ్డి, కృష్ణ, సామ ప్రభాకర్‌రెడ్డి, మంగలి యాదగిరి, వనం మహేందర్‌రెడ్డి, నారాయణ, నాగుల్‌రెడ్డి, మాధవగౌడ్, ముకుంద్‌గౌడ్, బక్కారెడ్డి రవీందర్‌రెడ్డి, యాదిరెడ్డి, గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, సుభాష్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాణిక్యం, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, చేవెళ్ల, మహేశ్వరం, వికారాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్, శంషాబాద్, తాండూర్ తదితర మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## నకిలీ బిల్లులు పెట్టి

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల సొమ్ము స్వాహా

**మొదటిపేజీ తరువాయి...** సీఎం రిలీఫ్ ఫండు చెక్కులను సొమ్ము చేసుకున్నారని సిఐడి సమాచారంతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి ఎం అండ్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ గీత, పి ఓ ఎం సి హెచ్, డెమో శ్రీనివాసులు సిబ్బందితో కలిసి మంగళవారం మధ్యాహ్నం ఆసుపత్రిని సీజ్ చేశారు. డిఎం హెచ్ ఓ అధికారి వెల్లడించిన వివరాలు... గత రెండు సంవత్సరాల క్రితం తప్పుడు బిల్లులు పెట్టి చెక్కులు సొమ్ము చేసుకున్నారు. అనే ఆరోపణతో సిఐడి వారికి సమాచారం అందగా సిఐడి శాఖ వారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు బాలాపూర్ హిరణ్య హాస్పిటల్ పై ఎంక్వైరీ చేయాలని ఆదేశాలను మూడు రోజుల క్రితం వైద్య ఆరోగ్య శాఖకు సమాచారం అందజేయడంతో, మంగళవారం నాడు వైద్య సిబ్బంది డి ఎం అండ్ హెచ్ ఓ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓలు ఆస్పత్రి యాజమాన్యం మధు రెడ్డి కు, నోటీసులు అందజేశారు. అనంతరం సిబ్బంది అందరినీ బయటకు పంపించి ఆసుపత్రిని సీజ్ చేశారు. మేము ఏమీ తప్పు చేయలేదు దొంగ బిల్లులు పెట్టలేదు అని నిరూపించుకుంటే తిరిగి ఆసుపత్రి నడుపుకునేందుకు అనుమతి ఇస్తామని వైద్యాధికారులు తెలిపారు.

# భూభారతి చట్టం రైతులకు ప్రయోజనకరమే

- ఏ అపోహలు పెట్టుకోకండి... సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారుల్ని సంప్రదించండి
- తూంకుంటలో అవగాహన సదస్సులో అధికారుల స్పష్టత
- కలెక్టర్ గౌతం



సదస్సును ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం

**షామీర్ పేట,మేజర్ న్యూస్( ఏప్రిల్, 22):** "భూభారతి చట్టం వల్ల రైతులకు నష్టమేం జరగదు. ప్రభుత్వం ఎప్పటికీ ప్రజలకు, రైతులకు కష్టం కలిగించే విధంగా చర్యలు తీసుకోదు" అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై రైతుల్లో ఉన్న అపోహలను నివృత్తి చేసేందుకు మంగళవారం శామీర్‌పేట్ మండలం తూంకుంటలోని మొగుళ్ల వెంకట్ రాం రెడ్డి గార్డెన్స్‌లో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ, "భూముల రిజిస్ట్రేషన్ సమయంలో లైసెన్స్ సర్వేయర్లతో సరిహద్దులు సరిచేసిన మ్యాపులను ప్రభుత్వ సర్వేయర్లు తిరిగి ధృవీకరించాకే వాటిని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో పొందుపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. దీని వల్ల భూ వివాదాలు తలెత్తే అవకాశమే లేదు" అన్నారు. రైతులు ప్రైవేట్ సర్వేయర్లను నియమించాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు.

**పీ.ఓ.బి రద్దుతో రైతులకు ఊరట:**
ధరణి వ్యవస్థలో ఎదురైన పీఓబి సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టంలో పీఓబిని రద్దు చేసిన అధికారం కల్పించబడిందని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న తుది భూ రికార్డులను ఆన్‌లైన్‌లో ప్రింట్ చేసి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తామని, దీని వల్ల భూముల వివరాలు ప్రతి ఒక్కరికి స్పష్టంగా తెలిసిపోతాయని వివరించారు.

**రెవెన్యూ అధికారులపై బాధ్యత పెరిగింది:**
జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, భూభారతి 2025 చట్టంలో మొత్తం 23 సెక్షన్లు, 18 నిబంధనలు ఉండగా, రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయ మార్గాన్ని కల్పిస్తోందన్నారు. భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోందన్నారు. ఇంటి స్థలాలు, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులు ఏర్పాటు చేయడం ద్వారా వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

**ధరణి కన్నా మెరుగైన అధికారాలు:**
కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, 1989 ఆర్.ఓ.ఆర్. చట్టం అంశాలకు భూభారతిలో సమాంతరంగా ఉన్నా, రెవెన్యూ అధికారులకు మరింత అధికారం భూభారతిలో ఉందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహులు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి, తహసీల్దార్ యాదగిరి రెడ్డి, రెవెన్యూ అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


సదస్సులో పాల్గొన్న రైతులు

## కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు.......



కరపత్రాలను విడుదల చేస్తున్న హెచ్ఎం స్వప్న రెడ్డి

### హెచ్ఎం స్వప్న రెడ్డి....

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)**
ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని లక్ష్మాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న రెడ్డి కోరారు. మంగళవారం మూడు చింతల పల్లి మండలం లక్ష్మాపూర్ లో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కరపత్రాలను ముద్రించి పంపిణీ చేశారు. అనంతరం హెచ్ఎం స్వప్న రెడ్డి మాట్లాడుతూ..... పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మకమైన విద్యను బోధిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అనవసరంగా డబ్బులు వెచ్చించి ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సింగం ఆంజనేయులు, కటికల శ్యామల,మాజీ ఎంపిటిసి పారుపల్లి నాగరాజు, యువ నాయకుడు క్యాతం మధు కృష్ణ,మాజీ వార్డ్ మెంబెర్ సింగం పవన్ కుమార్, గ్రామస్తులు క్యాసారం శ్రీనివాస్ చారి, క్యాసారం అశోక్ చారి, సింగం నర్సింగరావు, చలం బాల్ నర్సయ్య గౌడ్, ఉపాధ్యాయురాలు సాయి ఐశ్వర్య,కటికల అనిత, ఎనమైన వినోద, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

### విద్యార్థులకు స్కూలు ప్రిన్సిపల్ మాలతీ, కరస్పాండెంట్ మాధవ్ రెడ్డి మెడల్స్ ప్రశంస పత్రాలు అందజేత.....




**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)**
శామీర్ పేట మండలం లాల్ గాడి మలక్ పేట గ్రామ పరిధిలోని ఎన్ పి ఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం శ్రీ సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే, కల్చరల్ ఈవెంట్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..... విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు స్కూలు ప్రిన్సిపాల్ మాలతీ మెడల్స్ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శలో ఘనంగా 38వ వార్షికోత్సవం

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):**
కొడంగల్ పట్టణం లోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో మంగళవారం 38వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. వార్షికోత్సవంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు శీలా దేవి, రాములు, తెలంగాణ ఉద్యమ కారుల వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్ పల్లి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, కవి, రచయిత మాసాని వెంకటయ్య, ఉపాధ్యాయులు అఖిల్, పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, ప్రిన్సిపల్ డి.వి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో బైపీసీలో 992 ఉత్తమ మార్కులు మార్కులు సాధించిన బోయిని మమత

**యాలాల మేజర్ న్యూస్ :(ఏప్రిల్ 22)**



ఖాజాపూర్ గేటు సమీపంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో గల తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ బాలికల కళాశాల విద్యార్థులు తాండూర్ నియోజకవర్గాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి టాపర్గా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణరెడ్డి తెలిపారు,మంగళవారం విడు దలైన ఇంటర్మీడియట్ ఫలితాల సంబరాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణారెడ్డి ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణారెడ్డి మాట్లాడుతూ.. విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ కళాశాలకు చెందిన యాలాల మండలం అన్నసాగర్ గ్రామానికి చెందిన బోయిని సాయిలు కూతురు బోయిని మమత బైపీసీలో 992/ 1000 మార్కులు సాధించి జిల్లా తాండూర్ నియోజకవర్గం స్థాయిలో టాపర్గా నిలిచారని అన్నారు.ఈ సందర్భంగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులకు విద్యార్థులను పలువురు రాజకీయ నేతలు అభినందించారు.

## స్మార్ట్ పాయింట్ సూపర్ మార్కెట్ కు రూ.10 వేలు జరిమానా

**వికారాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22 ):**
వికారాబాద్ పట్టణం లోని స్మార్ట్ పాయింట్ సూపర్ మార్కెట్ లో కాలం చెల్లిన ఆహార పదార్థాలను విక్రయించినందు కు గాను మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు.



మంగళ వారం వికారాబాద్ మున్సిపల్ అధికారులు రిలయన్స్ మార్ట్ సూపర్ మార్కెట్ కు చేరుకొని ఆహార పదార్థాలను పరిశీలించారు. రెండు రోజుల క్రితం నిబంధనలకు విరుదంగా వ్యవహరించడం తో వారికి రూ.10,000/- జరిమానా విధించారు. ఈ కార్యక్రమములో శానిటరీ ఇన్‌స్పెక్టర్ యేసుదాస్, పర్యవరణ అధికారి శ్రీనివాస్, శానిటరీ జవాన్లు వినోద్ కుమార్,శంకర్, చిన్నయ్య, రాజు, ఆశయ్య మరియు మహేందర్ పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు




ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కందుకూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ మంగరాజు, విష్ణుప్రియ, అధ్యాపక బృందం అభినందించారు. ప్రభుత్వ కళాశాలలో మొదటి సంవత్సరం 41 శాతం, ద్వితీయ సంవత్సరం 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ మంగరాజు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగం టి.చైతన్య 885/1000, డి.లహరి 814/1000 సీఈసీ విభాగం రమావత్ సుమిత్ర 866/1000, కె. అనూష 743/1000లు మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం సీఈసీ విభాగం ఏ.అక్షర 488/500, ఎండి సుమ్యా 435/500, జి.అనుష 430/500 బిపీసీ విభాగం ఏ.శ్రీజ 424/440, ఎంపీసీ విభాగం కె.విగ్నేష్ 459/470ల మార్కులు సాధించారు.

★మోడల్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 47 శాతం, ద్వితీయ సంవత్సరం 60 శాతం ఉతీర్ణత సాధించారు. ఎంపీసీ విభాగం ఆనేగౌని పోల తేజస్వీ సృతి 954/1000, జాల రమ్య 883/1000, భట్టు నవ్య 883/1000, బైపిసీ విభాగంలో ముస్కన్ 992/1000, గోపాల్ దాస్ రమ్యశ్రీ 987/1000, గోపాల్ దాస్ పూజిత 979 /1000, సీఈసీ విభాగం ఎస్.అశ్విని 902/1000, ఏ.సందీప్ 833/1000, మాల్దేవి అంకం అక్షిత 833/1000, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగం ఇంద్రకంటి అక్షిత 455/470, కొమ్మగల్ల శివనందిని 452/470, మల్లురి సిందుజ 445/470, బైపీసీ విభాగం బోయ కావ్య 417/440,ఇస్రత్ 391/440,కత్రావత్ దివ్య 377/440, సీఈసీ విభాగం సబీవత్ జాన్సి 464/500, జంగని దివ్య 455/500, ఎండి అయేషా బేగం 442/500, మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.




తెలంగాణ మోడల్ కళాశాల విద్యార్థులు

# ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చాటిన శ్రీచైతన్య విద్యార్థులు



ప్రతిభ చాటిన విద్యార్థులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో చేవెళ్ల శ్రీచైతన్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా ప్రథమ సంవత్సరంలో ప్రతిభ చాటారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో కిరణ్‌గౌడ్ (ఎంపీసీ 467/470), జి.మణితేజ్‌గౌడ్ (బైపీసీ 427/440), కె.సంజన (సీఈసీ 467/500) సత్తా చాటారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు టి.సంజన (ఎంపీసీ 993/1000), అభిలాష్(ఎంపీసీ 977/1000), వి.శిరీష(987/1000), దీపిక (986/1000), పి.సింధు (బైపీసీ 972/1000) సయ్యద్ షీమ (ఎంఈసీ 978/1000), ప్రియాంక కుమారి (సీఈసీ 979/1000), జి.అక్షయ (బైపీసీ 991/1000), సి.హెచ్ ప్రశాంత్ (హెచ్ఈసీ 905/1000) ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటడంతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు విద్యార్థిని,విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు మరింత కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు రఘుపతిరెడ్డి, మనోహర్‌రెడ్డి, శ్రీకాంత్‌ముదిరాజ్, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మోడల్ విద్యార్థుల ప్రభంజనం

- 972/1000 మార్కులతో కాలేజ్ టాపర్ గా జె. నిశాంత్
- 461/470 ప్రథమ సంవత్సరం టాపర్‌గా కె నిర్జల



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (ఏప్రిల్22): రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఇంటర్ ఫలితాలను విడుదల చేయగా , ఇంటర్ ఫలితాల్లో మహేశ్వరంలోని ప్రభుత్వ మోడల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. 972/1000 మార్కులతో కాలేజీ టాపర్‌గా బైపిసి గ్రూప్ టాపర్ గా జె నిశాంత్ 972/1000,సిఈసి గ్రూప్ నుంచి శ్రీశాంత్ లు 964/1000 మార్కులు సాధించారు. ఎంఇసి గ్రూప్ నుంచి కే అశ్విని 794/1000 మార్కులు సాధించింది. మొత్తంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 76% ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని కే నిర్జల 461/470, బైపిసి విద్యార్థిని కె సాదియా బేగం 429/440, సీఈసీ విద్యార్థిని ప్రియాంక 462/500, ఎంఈసి విద్యార్థిని భవ్య శ్రీ 471/500 మార్కులు సాధించి గ్రూప్ టాపర్లుగా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఈ గోపి ,ఉపాధ్యాయులు అభినందించారు.

# యుపిఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన ఇంద్రార్చిత

## 739 ర్యాంకు సాదించిన షాద్‌నగర్ యువతి



తల్లితండ్రులతో సంతోషాన్ని పంచుకుంటున్న ఇంద్రార్చిత

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షల్లో షాద్‌నగర్ యువతి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న రాఘవేందర్ రావు, మమత దంపతులకు కుమారుడు ఇంద్రజిత్, కుమార్తెలు ఇంద్రాక్షిత్, ఇంద్రార్చిత ముగ్గురు సంతానం. మంజుశ్రీ, యమ్మీ వ్యాపారసంస్థల యజమానిగా రాఘవేందర్ రావు షాద్‌నగర్ ప్రజలకు సుపరిచితుడు. మంగళవారం విడుదలైన యుపిఎస్సీ ఫలితాల్లో రాఘవేందర్ రావు చిన్న కూతురు ఇంద్రార్చిత 739 ర్యాంకు సాధించింది. సివిల్స్ ఫలితాల్లో షాద్‌నగర్ కు చెందిన యువతి ఉత్తమ ర్యాంకును సొంత చేసుకోవడంతో స్థానికులు ఆమెకు అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేస్తున్నారు. సివిల్స్ లో మంచి ర్యాంకు సాదించిన ఇంద్రార్చిత పన్నెండవ తరగతి వరకు షాద్‌నగర్ పట్టణ సమీపంలోని హెరిటేజ్‌వ్యాలీ పాఠశాలలో విద్యను అభ్యసించింది. అనంతరం సికింద్రాబాద్ లోని సెయింట్ ఫ్రాన్స్ కళాశాల లో డిగ్రీ పూర్తిచేసింది. ఇగ్నో యూనివర్సిటీలో ఎంఏ చదివిన ఇంద్రార్చిత సివిల్స్‌లో ర్యాంకు సాదించాలని డిల్లీ వెళ్లి యూపిఎస్సి కోచింగ్ తీసుకుంది. వరుసగా సివిల్స్ రాసిన ఇంద్రార్చిత రెండు సార్లు ఇంటర్వ్యూల స్థాయికి చేరుకుని వెనుదిరిగింది. అయినా పట్టువదల కుండా సివిల్స్ పరీక్ష ఆరవసారి రాసి దేశవ్యాప్తంగా 739 ర్యాంకు ను సొంతం చేసుకుంది. దీంతో ఇంద్రార్చిత కుటుంబ సభ్యులు, స్థానికులు సంబురాలు చేసుకుంటున్నారు.

## ఇంటర్‌మీడియట్ ప్రదమశేణి మార్కులు సాధించిన అక్షయ...




మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22): తెలంగాణ ఇంటర్‌మీడియట్ రిజల్ట్స్ మంగ ళవారం వెలువడడంతో మణికొండ మున్సిపల్‌లోని వ్యాలి ఓక్ కళాశాల విద్యార్థిని సి. అక్ష య (హాల్ టికెట్ నెంబర్ 2558114320) ప్రథమ సంవత్సరం 470 మార్కులకు గానూ 469 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమశ్రేణి మార్కులను సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అభినందించారు. అంతే కాకుండా 468మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు 460పైగా మార్కులు సాధించిన 71మంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించారు. దీనికి సంబంధించి కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 133 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 115 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా అందులో 76 మంది విద్యార్థులు ఉత్తీర్త సాధించినట్లు ప్రిన్సిపాల్ మాధవరావు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఎంపీసీ గ్రూపుకుచెందిన హజీరా 397 బైపిసి లో హరిణి 387 సాయి రసజ్ఞ 480 ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో సౌమ్య 930 బైపీసీ లో చందన 926 సీఈ సీలో మల్లేష్ 906 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మాధవరావు పేర్కొన్నారు.23 నుంచి సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించాలిఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల కోసం ఈనెల 23 నుంచి పరీక్ష ఫీజులు చెల్లించాలని ప్రిన్సిపాల్ మాధవరావు తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లించేందుకు కళాశాలలో అందుబాటులో ఉండడం జరుగుతుందని విద్యార్థి విద్యార్థులు గమనించి పరీక్ష ఫీజు చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# విజయకేతనం ఎగరవేసిన వివేకానంద కళాశాల విద్యార్థులు



విజయకేతనం ఎగరవేసిన వివేకానంద కళాశాల విద్యార్థులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో చేవెళ్ల వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారని కళాశాల ప్రిన్సిపల్ సి.జైపాల్‌రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాలోని విద్యార్థులు కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలు తీసుకురావడం జరిగిందన్నారు. మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థి, విద్యార్థులకు, అధ్యాపకులకు యాజమాన్యంను అభినందించారు. ద్వితీయ సంవత్సరంలో కె.హసిని(బైపీసీ 995/1000), జె.ఆశోక్ (బైపీసీ 914/1000), టి.ప్రిన్సి(ఎంపీసీ 981/1000), కె.ప్రశాంత్ కుమార్(ఎంపీసీ 975/1000), జె.శివాణి(ఎంపీసీ 971/1000), కె.ప్రణయ వర్షిక (సీఈసీ 923/1000), ప్రథమ సంవత్సరంలో కె.నవనీత(ఎంపీసీ 461/470), టి.సాయిమనోజ్ఞ(ఎంపీసీ 460/470), జి.స్ఫూర్తి (బైపీసీ 430/440), వి.అంజలి (బైపీసీ 422/440), ఎస్.శ్రీవాణి (బైపీసీ 418/440), వి.మహేష్ (బైపీసీ 417/440), నస్రా సుల్తాన (సీఈసీ 487/500), ఈ.అరుణ్(సీఈసీ 443/500), వి.సింధూ ప్రియా(ఎంఈసీ 428/500) సాధించారు.

## నాగారం మున్సిపాలిటీలో అంబేద్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా

# సహపంక్తి భోజనం



**కీసర,మేజర్ న్యూస్,( ఏప్రిల్ 22):** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సమానత్వానికి ప్రాణం అర్పించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా నాగారం మున్సిపాలిటీలో సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నాగారం ఎస్సీ బస్తిలోని ఎర్ర వామన్ ఇంట్లో సామూహిక భోజనాన్ని ఏర్పాటు చేసి, 'సహపంక్తి భోజనం' ద్వారా సామాజిక సమానత్వానికి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని నాగారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పాల్గొని సహపంక్తి భోజనం చేసి అనంతరం కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడారు. "డాక్టర్ అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని కల్పించేందుకు మార్గదర్శకంగా నిలిచిందని," తెలిపారు. అలాగే, "అంబేద్కర్ స్ఫూర్తితో మనమంతా ఏకత్వ భావనతో జీవించాలి. సమాజంలోని అన్ని వర్గాల మధ్య సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరికి సమాన పాత్ర ఉండాలి. అందుకే మనమంతా కలిసి భోజనం చేస్తూ అంబేద్కర్ ఆలోచనలను అనుసరిస్తున్నాం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్లు బుధవరం లక్ష్మి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్, నాయకులు రామక్కపేట రవీందర్ రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వరరావు, కౌకుట్ల రాహుల్ రెడ్డి, వొల్లాల శ్రీనివాస్ గౌడ్, జూపల్లి నరేష్, భువనేశ్వరి మాధవరావు, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మారబోయిన రాజశేఖర్, షాజీ నాయర్, విజయలక్ష్మి ,మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## కీసర ఇంటర్ కళాశాల ప్రభంజనం

### మేడ్చల్ జిల్లాలోని మొదటి వరుసలో నిలిచిన కీసర శ్రద్ధ కళాశాల




**కీసర,మేజర్ న్యూస్, (ఏప్రిల్ 22):** కీసరలోని శ్రద్ధ ఇంటర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో మేడ్చల్ జిల్లా ముందు వరుసలో ఉండగా కీసర కళాశాల సైతం అదే స్థాయిలో దూసుకుపోయింది. కీసర చుట్టు పక్కల మండలాల గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతోమంది విద్యార్థులకు అతి తక్కువ ఫీజులో అందుబాటులో ఉన్న కళాశాలగా పేరు ఉన్న కీసర శ్రద్ధ కళాశాల ప్రతి ఏడు ఇంటర్ ఫలితాల్లో ముందు వరుసలో ఉంటూనే వస్తుంది. ఈ క్రమంలోనే ఈ యేడు సైతం ఇంటర్ ఫలితాల్లో ఏకంగా మూడు రాష్ట్రస్థాయి ర్యాంకులను సైతం శ్రద్ధ ఇంటర్ కళాశాల కైవసం చేసుకుంది. కె.శృతి BI PC, (990/1000), సిహెచ్.భార్గవి ఎంపిసి (978/1000), వి.అఖిల BI PC (980/1000), ఎస్.శిరీష సి.ఈ. సి 469/500) ఇంటర్ ఫలితాల విడుదలైన క్రమంలో కళాశాల చైర్మన్ ఎండి మదర్ అధ్యాపక బృందంను విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. మట్టిలో మాణిక్యాలను కీసర శ్రద్ధ ఇంటర్ కళాశాల యాజమాన్యం తయారు చేస్తున్నదని ప్రశంసించారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):**



పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్ తదితరులు

ప్రతీ ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవడంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అన్నారు. కొడంగల్ మండలంలోని అన్నారంలో ఆంజనేయ స్వామి ఆలయ 1వ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వారు పాల్గొన్నారు. గ్రామస్తులు స్వామివారి పల్లకి సేవ, అభిషేకము, హెూమము తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టీ.అనితా పకీరప్ప, నాయకులు ప్రహ్లాద్ రెడ్డి, దీపక్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, హనుమంతు, నాగేష్, పి.శేఖర్, రాములు, నర్సింలు, సాయిలు, రవి, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన కేజీబీవీ విద్యార్థినులు ప్రభంజనం

**యాలాల మేజర్ న్యూస్:(ఏప్రిల్ 22)**



యు .శిరీష ఇంటర్ ప్రథమ సంవత్సరం సిఈసి 500/436



సిఈసి ద్వితీయ సంవత్సరం ఇంటర్ బి .నందిని1000/875

కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థినిలు విడుదలైన ఫలితాల్లో 82%తమ విద్యార్థినిలు ప్రతిభా కనబరిచారని ప్రిన్సిపాల్ తెలిపారు ప్రిన్సిపాల్.. కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థిని ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఫలితాలలో 500/436 యు శిరీష,ఎంపిహెచ్ డబ్ల్యు,యం శిరీష 500/477మార్కులు,ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 94% ఉత్తీర్ణత సాధించారు,సిఇసి 1000/875 బి నందిని,ఎంపిహెచ్ డబ్ల్యు1000/936 మార్కులు సాధించి టాపర్గా నిలిచిందని ప్రిన్సిపాల్ మంగమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ కేజీబీవీలో మొదటి సంవత్సరం 68మంది విద్యార్థులు పరీక్షలు రాశారని తెలిపారు. వారిలో 56 మంది,ద్వితీయ సంవత్సరం 57 మంది వారిలో 54 మంది ఉత్తీర్ణులైనట్టు పేర్కొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### మండల బిఆర్ఎస్ నాయకులు



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న మండల బిఆర్ఎస్ నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)** బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని మాజీ రైతు బంధు మండల అధ్యక్షుడు కొత్త బలిజ రాజు, మాజీ ఎంపిటిసి మలే కృష్ణయ్య గౌడ్, మండల నాయకులు రాజప్ప పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యరక్తలతో కలిసి చలో వరంగల్ సభ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాజీ సీఎం కెసిఆర్ పాలనలో అన్నివర్గాలకు సముచిత న్యాయం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం పేద బడుగు వర్గాల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య, పాంబండ ఆలయ మాజీ చైర్మన్ రాములు మండల నాయకులు రాములు గౌడ్, అంజిలయ్య గౌడ్, వెంకటయ్య, శ్రీశైలం, సంజీవులు గౌడ్, రఘు, నందు, రాములు, రాములు, జట్టిగళ్ల వెంకటయ్య పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో వివేకానంద కళాశాల ప్రభంజనం

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)**



ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో వివేకానంద కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం వెలు వడిన ఇంటర్మీడి యట్ పరీక్ష ఫలితాలలో ద్వితీయ సంవత్సరంలో టాపర్ లాగా రామేశ్వరి 1000 మార్కులకు 988, నిఖిత 985, స్వాతి 914 మార్కులు సాధించారు. అలాగే హెచ్ఇసి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో శ్రావణి 500 మార్కులకు 431, సునీత 420 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ హెచ్ఇసి ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాయత్రి 725 మార్కులు సాధించారు. దీంతో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## నేడు సోమేశ్వర ఆలయ వార్షికోత్సవం.....

**పూడుర్ ,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):**



శ్రీ భ్రమరాంబ సహిత సోమేశ్వర స్వామి వార్షికోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లా పూడుర్ మండల కేంద్రంలో వెలిసిన సోమేశ్వర ఆలయ 15వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాతం,ఉదయం 6 గంటలకు నిత్య పూజ కార్యక్రమం,ఉదయం 9 గంటలకు గణపతి పూజ,పుణ్యాహవచనము, ధ్వజారోహణ మంటపారాధన. ఉదయం10 గంటలకు స్వామివారికి రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన ఉదయం 10.30 గంటలకు విద్యార్థుల చేత భగవద్గీత పఠనం 12 గంటలకు స్వామివారి దివ్య కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కూతురికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అభినందనలు....

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):**



కుల్కచర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు కుమార్తె సింధులత ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించడంతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సింధులతకు ఫోన్ ద్వారా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రమశిక్షణతో చదువుతూ మరిన్ని ఉన్నతమైన తరగతిలో ఉత్తీర్ణత సాధించి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం : డిడబ్ల్యూ శ్రీలత






మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 22) : గర్భిణీ స్త్రీలు,బాలింతలకు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందని పిడి డి డబ్ల్యూ శ్రీలత అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఐసిడిఎస్ మహేశ్వరం ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతి శ్రీ ఆధ్వర్యంలో పోషణ పక్షం ముగింపు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి డి డబ్ల్యూ శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. బిడ్డకు మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత రెండు సంవత్సరాలలోపు తీసుకోవలసిన వ్యాధి నిరోధక టీకాలు ,పూర్వ ప్రాథమిక విద్యా ప్రాముఖ్యత పిల్లలలో కలిగే మేదో వికాసం శారీరక వికాసం గురించి తెలిపారు. ప్రాంతీయంగా లభించే చిరుధాన్యాల వాటి ప్రాముఖ్యత వివరించారు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల తరువాత అందించవలసిన అనుబంధ ఆహారం ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య కంప్లీట్ అయిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి ప్రైమరీ పాఠశాలకు వెళ్లేందుకు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది .పోషణ పక్వాడ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాలతో తయారుచేసిన వంటలను మరియు వివిధ రకాల ఆకుకూరలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రెడ్డి ,సఖి సిడిపిఓ ఉమా,మెడికల్ ఆఫీసర్స్ స్వరూప పద్మావతి, స్నేహ సౌమ్య, స్వప్న, సూపర్వైజర్స్ ,పోషణ అభియాన్ టీం, అంగన్వాడి టీచ ర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి

– ఇంద్రారెడ్డి వర్ధంతిలో యువ నాయకుడు కార్తీక్ రెడ్డి




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): ప్రజలు నేటికీ దివంగత, స్వర్గీయ ఇంద్రారెడ్డి సేవలను మరిచిపోలేదని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్‌రెడ్డి అన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించిన ఇంద్రారెడ్డి ఆద ర్శనీయుడని కొనియాడారు. మంగళవారం స్వర్గీయ ఇంద్రారెడ్డి వర్ధంతిని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్తీక్ రెడ్డి హాజరై ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడు ఇంద్రారెడ్డి అని కొనియాడారు. రాజేంద్రనగర్, చేవెళ్ల నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని కొనియాడారు. నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుండి పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీ.రాముడు యాదవ్, కార్య నిర్వాహక కార్యదర్శి రవికుమార్, పార్టీ నాయకులు పాండు, వెంకటేష్, సుధాకర్ గౌడ్, చంద్ర శేఖర్, అశోక్, శాంతికుమార్, వినోద్, శామ్యూల్, పెంటయ్య యాదవ్, ఇస్మాయిల్, ఇంతియాజ్, సయ్యద్ హాజీ, రాజ్ కుమార్, నర్సింహ్మా, కీర్తికాంత్, మల్లీశ్వరి, జ్యోతి, ఉదయ్ గౌడ్, హరికృష్ణగౌడ్, మహేష్, యుగేందర్, పాండు, జావేద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి సత్కారం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 22): కందుకూరు మండలం నేదునూరు ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్ళిన వెంకటేశంకు ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు. మంగళవారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బృందం శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించిన అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ...గణిత ఉపాధ్యాయులుగా విద్యార్థుల సులభమైన శైలితో బోధించడంతో పాటు, పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతూ... తోటి ఉపాధ్యాయులుతో సఖ్యత పాటించే వారని హితవు పలికారు. కార్యక్రమంలో విజయ్‌మోన్‌రెడ్డి, సురేష్, కృష్ణ, కరుణాకర్, పిడీ.ఎండి అబ్దుల్లా, గ్లోరీ ,శాంత కుమారీ, శ్రీవాణి, కౌసల్య, డాక్టర్ ఎండి బషీర్,సర్వర్ హోసునొద్దీన్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపల్లిగూడలో మహేందర్ గౌడ్ వర్దంతి

- ఘన నివాళులర్పించిన బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి
- రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22) : మండల పరిధిలోని తాళ్లపల్లిగూడలో మంగళవారం బీజేపీ దివంగత నేత మహేందర్ గౌడ్ 20వ వర్దంతిని నిర్వహించారు. గ్రామ చౌరస్తాలో ఉన్న మహేందర్ గౌడ్ విగ్రహానికి బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో, మండలంలో బీజేపీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యక్షుడు దన్నె భాషయ్య, మారగోని శ్రీశైలం, మండల అద్యక్షుడు నూకం రాజు ముదిరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు చివిరాల పాండు, నాయకులు పాండాల జంగయ్య గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, కొండల్, ప్రకాశ్, వెంకట్ రెడ్డి, సత్తిరెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లంచ్ బ్యాగ్స్ అందజేసిన రామక్రిష్ణారెడ్డి..



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)ః మణికొండ మున్సిపల్‌లోని మండల పరిషత్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఖాజాగూడా ఓక్రిడ్జ్ ఇంటర్‌నేషనల్ స్కూల్ విద్యార్థుల సహకారంతో 120 లంచ్ బాక్స్ బ్యాగులను, టోపిలను, పెన్నులను అందజేయగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారె డ్డి పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధశరథ్ నాయక్, నార్సింగ్ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ బుద్దొలు శ్రీరాములు, మర్కెట్ కమిటి డైరెక్టర్స్ కుమార్, లక్ష్మిశ్రీ, నాయకులు శ్రవణ్ కుమార్, విజయ్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

★కాంగెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం కందుకూరు మండల కేంద్రం మినీ స్టేడియంలో జూనియర్ ప్రిమియర్ లీగ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..... శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు యువత ముందుండాలని, యువకులను ప్రోత్సహించడానికి సహయ సహకారాలు అందించడానికి ముందుంటామని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వనం సురేష్, రఘు బాబు, మహ్మద్ అజీజ్, ఎండి ఫయాజ్, అఖిల్, యువకులు పాల్గొన్నారు.

# పోషణపక్షం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. శేరిలింగంపల్లి నార్సింగి సెక్టర్ – 1 సెంటర్ లోని బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో పోషణ పక్షం కా ర్ య్ర క్ వ్ ం ం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ ప్రాజెక్టు, ఆర్జెడీ మోతి, శేరిలింగంపల్లి సీడీపీఓ కవితతో కలిసి మాజీ కౌన్సిలర్ ఉషారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. ఏప్రిల్ 8 ఉంచి 22 వరకు నిర్వహించబడుతుందన్నారు. పోషణ పక్వాడా మొదట వెయ్యి రోజులపై దృష్టి పెడుతుందన్నారు. పోషకాహార లోపాన్ని పరిష్కరించడంలో అవగాహన పెంచడానికి, సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఒక శక్తివంతమైన వేదికగా ఉద్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణీలకు కూరగాయల, ఆకుకూరల, పండ్ల ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పి జాను, సూపర్ వైజర్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పట్లోళ్ల ఇంద్రారెడ్డి వర్ధంతి..




మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)ః ఉస్మానియా విద్యారిథ నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమనేత జననేత పట్లోళ్ల ఇంద్రారెడ్డి వర్ధంతి సంద ర్భంగా కిస్మత్ పూర్ కౌకుంట్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో యువ నాయకులు కార్తిక్‌రెడ్డి పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ నాయకులు సీతారాం దూళిపాళ, కుంభగళ్ల ధన్‌రాజ్, గుట ట మీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, ఉపేంద్రనాద్‌రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, రామసుబ్బారెడ్డి, మల్యాద్రి నాయుడు, సుమనళిని, దేవేందర్, షేక్ ఆరిఫ్, రేఖ, మహమ్మద్ అక్రం, మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మరోసారి సత్తా చాటిన

# వికాస్ కాలేజ్ విద్యార్థులు....




**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):** మార్చి 2025 లో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో కామర్స్,ఆర్ట్స్ గ్రూపుల లో వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి మరోసారి తమ సత్తా చాటి గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు సాధించినట్లు వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ తెలిపా రు. ద్వితీయ సంవత్సరం సిఇసి ఇంగ్లీష్ మీడియం లో 1000 మార్కులకు గాను కే.ఆకాష్ 931 మార్కులతో టాపర్ గా నిలిచారని, వి.కావ్య కు 892 మార్కులు వచ్చాయని తెలిపారు.సిఇసి తెలుగు మీడియం లో వి.గాయత్రి కి 874 మార్కులు, హెచ్ఇసి తెలుగు మీడియం లో ఏం ఎస్ రెహన్ కు 828 మార్కులు వచ్చాయని తెలిపారు.అదేవిధంగా మొదటి సంవత్సరం సి ఇ సి ఇంగ్లీషు మీడియం లో 500 మార్కులకు గాను ఎమ్. హరిప్రసాద్ కు 414 మార్కులు, సి ఇ సి తెలుగు మీడియం లో కే.ఆనంద్ కు 401 మార్కులు, డి.భాను ప్రసాద్ కు 306 మార్కులు వచ్చాయని తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.... 24 సంవత్సరా లుగా వికారాబాద్ ప్రాంతం లో నిరుపేద విద్యార్థుల కు అతి తక్కువ ఫీజులకే ప్రమాణాలతో కూడిన విద్యను అందజేస్తూ విద్యా సేవ చేస్తున్నా మని, సాధారణ విద్యార్థులతోనే అత్యుత్తమ ఫలితాలు సాదిస్తూ వస్తున్నామని అన్నారు. 24 సంవత్సరాలుగా మమ్మల్ని ఆదరిస్తూ వస్తున్న ప్రాంత విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు,విద్యా భోధన చేసిన అధ్యాపకులకు ధన్యవాదములు తెలిపారు.ఈ సంవత్సరం మరింతగా కృషి చేసి ప్రాంత వాసులకు విద్యా సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని ఆయన కోరారు.

## నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపడుచు బిడ్డల వివాహానికి అండగా ఉంటాం

### మాజీ సర్పంచ్ శాంతి తులసీరామ్



వివాహ కనుక అందిస్తున్న మాజీ సర్పంచ్ శాంతి తులసీ రామ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)** నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపడుచు బిడ్డల వివాహానికి అండగా ఉంటామని మాజీ సర్పంచ్ శాంతి తులసిరామ్ అన్నారు. మంగళవారం పటేల్ చెరువు తండా గ్రామ పంచాయతీలోని మంచి కుంట తండాలో కేతావత్ లక్ష్మి, రాము కుమార్తె అంబికా వివాహానికి పటేల్ చెరువు తండా గ్రామం మాజీ సర్పంచ్ శాంతి తులసీ రామ్ వివాహ వేడుకకు తన వంతు సహాయంగా ఒక క్వింటాలు సోనా బియ్యం, 15 కేజీల మంచి నూనె ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపడుచు బిడ్డకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తండావాసులు కేతావత్ తులసి రామ్, లోకేష్, రాహుల్, శంకర్, హనుమంతు, లక్ష్మణ్, గోపాల్, కుమార్ తదితరులు ఉన్నారు.

## 26 న బహిరంగ వేలంపాట ...

### జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):**



పోలీస్ వాహనాలకు వాడబడినటువంటి పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు మరియు వివిధ రకాల వాహనముల విడి భాగాలను ఈ నెల 26 వ తేదీన బహిరంగ వేలం వేయాలని నిర్ణయించడమైనదని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి తెలిపారు.ఈ వేలంపాట శనివారం నాడు ఉదయం 10:00 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణ నందు నిర్వహించబడుతుందని తెలిపారు.కావున, ఈ వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తిగల పౌరులు/వ్యాపారులు నిర్ణీత తేదీ మరియు సమయానికి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో హాజరై, వేలంపాటలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఇట్టి విషయం పైన ఏదైనా సమాచారం కొరకు ఆర్ఐ అంజాత్ పాషా గారిని సెల్ నెంబర్ 8712670028 సంప్రదించవచ్చు అని ఆయన వెల్లడించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఏసిఆర్ బృంగి కళాశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు...




**వికారాబాద్ , మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):** జిల్లా కేంద్రంలో ఉన్న ఏసీఆర్ భృంగి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో కళాశాల ఖ్యాతిని పెంచారు.మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 468/470 మార్కులతో దీపిక రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. ఎంపీసీ రెండవ సంవత్సరం విభాగంలో ఇందు - 987/1000 మార్కులు సాధించగా బైపిసి రెండవ సంవత్సరం విభాగంలో కీర్తి - 994/1000 మార్కులు సాధించారు. బైపిసి మొదటి సంవత్సరం సాదియా - 425/440, సుమయ జహన్ -424/440,ఎండి ఇలియాస్ - 424/440 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి ఏ. ప్రమీల చంద్రశేఖర్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను, మరియు అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల మద్దతుతోనే ఈ ఘనవిజయం సాధ్యమైందని ఆమె అన్నారు.

## యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి...

### తహసిల్దార్ బి.విజయ్ కుమార్

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):**



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ బీ.వి

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని తహసిల్దార్ బీ.విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. జాబితాలో మార్పులు, చేర్పులు, మృతి చెందిన వారి పేర్ల తొలగింపు పై అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పోలింగ్ బూత్ ల వారిగా బీఎల్ఏ లను నియమించుకోవాలని సూచించారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది గోపాల్, రాజకీయ పార్టీల నాయకులు ఎస్.బీ.గుల్షన్, రమేశ్ బాబు, ఆసిఫ్ ఖాన్, కృష్ణ యాదవ్, టి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొనుగోలు కేంద్రంనీ ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)** వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని తిర్మలాపూర్, ఇప్పాయిపల్లి, రాంపూర్ గ్రామలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో బక్క రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆనందం మండల నాయకులు ప్రకాష్ రెడ్డి, కృష్ణరెడ్డి, బాల్ రెడ్డి, సాయిలు, చెనయ్య, వార్ల రాంచెంద్రయ్య, ఉమశంకర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి కుటుంబానికి సీఎం సహాయనిది

### లబ్ధిదారుడికి చెక్కును అందజేసిన బిఆర్ఎస్ పార్టీ కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు

**కీసర,మేజర్ న్యూస్,(ఏప్రిల్ 22):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కీసర దాయర గ్రామానికి చెందిన ఓ పేదింటి కుటుంబానికి కీసర గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం బాదితురాలికి ప్రభుత్వపరంగా సహాయం చేయాలని, ఆరోగ్యపరంగా చికిత్సకు సహకారం అందించాలని కోరడం జరిగిందన్నారు. కాగా నేడు ఆ లబ్ధిదారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం ప్రత్యేక నిధి నుండి నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ క్రమంలో మంగళవారం కీసరదాయర గ్రామానికి చెందిన గండి అశ్వినికి 29 వేల రూపాయల చెక్కును లబ్ధిదారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అందజేశారు. కీసర బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సుమన్ బన్నీ పలువురు పాల్గొన్నారు.

## జిల్లాలో నీటి కొరత లేకుండా, సమృద్ధిగా

# నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలి...

### ◆ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):**

జిల్లాలో నీటి కొరత లేకుండా, సమృద్ధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య లు పాల్గొని వివిధ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజా అవసరాలకు తగ్గట్టుగా నీటి సరఫరా చేపట్టాలన్నారు. నీటి కొరతను అధిగమించేందుకు గాను ప్రభుత్వం అధిక నిధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా అవసరమైన బోర్ల మరమ్మత్తు పనులను చేపట్టాలని ఆయన తెలిపారు.మిషన్ భగీరథ ద్వారా అందించే ఓ హెచ్ఆర్ నీటి ట్యాంకులను శుభ్రం చేస్తూ నాణ్యమైన నీటిని సరఫరా చేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు కష్టపడి ప్రత్యేక కార్యచరణతో పనిచేసి ప్రజలకు సేవలందించాలని ఆయన తెలిపారు.ట్రాన్స్ ఫార్మర్ ల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న రైతులను ఇబ్బందికి గురిచేయకుండా త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. అర్హులైన ప్రతి పేదవారికి గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలు వర్తించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా వచ్చిన జాబితాను పరిగణనలో తీసుకొని ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారుల దృష్టికి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేపట్టాలని స్పీకర్ అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ యువ వికాస్ పథకం కింద యువతకు ఉపాధి కలిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.సన్న బియ్యం ను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. సన్న బియ్యం కొనుగోలుకు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం నూతన చౌకధర దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అకాల వర్షాల వల్ల పంట నష్ట జరిగిన రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలని తెలిపారు. పంటలు వేసే సమయం ఆసన్నమైనందున రైతులకు ఎరువులు, విత్తనాలు గోదాముల్లో అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఇప్పటికే మంజూరైన రహదారుల నిర్మాణాల పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో సంక్షేమ వసతి గృహాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలు, పెయింటింగ్ వేసిన దృశ్యాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా డిఎస్సిడబ్ల్యూఓ మల్లేశం వివరించారు.తదనంతరం సంక్షేమ వసతి గృహాలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా వంట సామాగ్రిని అందజేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్

### మంత్రి పొంగులేటి సమీక్ష మేడ్చల్ జిల్లా నుంచి కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్లు



వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ గౌతం ఇతర అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్,22):**




పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక, భూ భారతి చట్టం, ఎల్.ఆర్.ఎస్. అంశాలపై మంగళవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ, అదనపు కలెక్టర్లు రాధికా గుప్త, విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు.మంత్రి సూచనల మేరకు ఏప్రిల్ 30లోపు ఇందిరమ్మ ఇండ్ల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, లబ్ధిదారుల ఎంపికలో పూర్తిస్థాయిలో పారదర్శకత పాటించాలని నిర్ణయించారు.

## తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ విద్యకు అరిజోనా తో ఏయూ ఒప్పందం

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 22):**



ప్రపంచ స్థాయి విద్యను అతి తక్కువ ఖర్చుతో పొందడానికి అమెరికా అరిజోనా విశ్వవిద్యాలయంతో దోహదపడుతుందని అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో అనురాగ్ యూనివర్సిటీ అరిజోనా స్టేట్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ విభాగాల విద్యార్థులు బ్యాచిలర్, మాస్టర్ డిగ్రీలు పొందడానికి మంచి వేధిక అని తెలిపారు. నాణ్యత కలిగిన అంతర్జాతీయ విద్యను అందించాలనే మా సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. భారతీయ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో విజయం సాధించే సామర్థ్యాన్ని పొందుతారని గుర్తు చేశారు. అంతకు ముందు అమెరికా ఏఎస్ యు గ్లోబల్ పార్టనర్షిప్ డెవలప్ మెంట్ సీనియర్ డైరెక్టర్ జాన్సన్ మాట్లాడుతూ ప్రపంచస్థాయి ఆవిష్కరణకు ఇది శక్తివంతమైన కూటమీ అని, అడ్డంకులు చేదించి భవిష్యత్తును కలసి నిర్మిస్తుందన్నారు. అమెరికా కాన్సులేట్, ఎడ్యుకేషన్ యూఎస్ఏ, హైదరాబాద్ ప్రముఖ అంతర్జాతీయ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.




## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ

# అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా చేపట్టాలి...

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ఉన్నతాధికారులతో కలిసి రెవెన్యూ , గృహ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూభారతి, ఇందిరమ్మ ఇల్లు, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, గృహ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణంగా ముందుగా అతి పేద వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సిఫార్సు జాబితాలను పరిగణలోకి తీసుకొని ఎమ్మెల్యేల ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక ఉండాలని అధికారులకు సూచించారు.భూముల రిజిస్ట్రేషన్, క్రమబద్ధీ కరణ, రికార్డుల్లో మార్పులు చేర్పులు వంటి తదితర సేవలపై అధికారులు దృష్టి సారించి, భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఏప్రిల్ నెలాఖరు వరకు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు అవకాశం ఉన్నందున ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, హౌసింగ్ ఇఇ కృష్ణయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నేడు మేడ్చల్ ఐ.టి.ఐ లో జాబ్ మేళా...

## యువత సద్వినియోగం చేసుకోవాలి: మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి యం. రాధిక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్, 22):**

మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో నేడు బుధవారం ఏప్రిల్ 23న మేడ్చల్ పట్టణంలోని సెషన్ కోర్టు పక్కన గల ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారిణి యం.రాధిక తెలిపారు. ఇందులో, కామెట్ ది పీపుల్స్ కంపెనీ సంస్థ సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసుకుంటుందని ఆమె వెల్లడించారు. పదవ తరగతి, ఐటీఐ, ఇంటర్, డిప్లొమా లేదా ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన 18 నుండి 30 ఏళ్ల మధ్య వయస్సు గల అభ్యర్థులు ఇంటర్వ్యూ కు హాజర్ కావాలని ఆమె సూచించారు.ఉద్యోగ మేళాలో పాల్గొనదలచిన యువతీ,యువకులు తప్పని సరిగా ఉద్యోగార్థి గుర్తింపు సంఖ్య కలిగి ఉండాలన్నారు. దీనికి తెలంగాణ ప్రభుత్వ వెబ్సైట్ (%www. employment.telan-gana.gov.in%) లో ముందుగా నమోదు చేసుకోవా లన్నారు.అదనపు సమాచారం కోసం సెల్ నెంబర్లు: 77299 92061, 92462 60743, 73868 09422, 98664 65024 కు సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు..



# మంబాపూర్ పాఠశాలకు సరిత టీచర్ సేవలు మరువలేనివి.....

## ఉద్యోగ విరమణ కార్యక్రమంలో కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి




**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22 ):**

పెద్దేముల్ మండల మంబాపూర్ ఉన్నత పాఠశాలకు పది సంవత్సరాల పాటు విద్యార్థులకు, పాఠశాలకు ఎన లేని సేవలు అందిచినటీచర్ సరితను ఎన్నడు మరువలేమని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఉద్యోగ విరమణ పొందుతున్న మంబాపూర్ టీచర్ ఇరుపాల సరితను ఘనంగా సన్మాసం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ... తల్లి తండ్రుల తరువాత గురువులు ఉపాద్యాయులన్నారు. ప్రతి ఒక్కరు గురువుల బాటల్లో నడువాలని, గురువు లేని విద్య గుడ్డి విద్య అన్నారు. పది సంవత్సరాల పాటు మంబాపూర్ పాఠశాలకు, విద్యార్థుల ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరు గురువు చెప్పిన భాటల్లో తప్పకుండా నడువాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ప్రకాశం, మంబాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు మై పూస్, హర్షవర్ధన్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# షాట్ సర్క్యూట్ నష్టపోయిన శ్రీనివాస్ కుటుంబానికి రూ.20వేల 100 ఆర్ధిక సహాయం అందజేత....

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22 ):**

పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో ఈ నెల 13న షాట్ సర్కుట్ తో సరిగోళ్ల శ్రీనివాస్ ఇల్లు దగ్ధం కావడంతో ఇంట్లో ఉన్న రెండు కంప్యూటర్ లు, ఓ డ్రోన్ కెమెరా, ఫ్రీజ్, జరువాతో సహ నిత్యవసర వస్తువులు, బట్టలు పూర్తిగ కాలిపోయాయి. విషయం అందరికి తెలసిందే. దీంతో మంగళవారం గాజీపూర్ గ్రామానికి చెందిన గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు సుమారు ఇరువై మందికి పైగా కలసి, ఒకరికి ఒకరు సహకారం చేసుకోని షార్ట్ సర్క్యుట్ కు గురైన బాధితుడు సరిగోళ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ.10 వేల 100 రుపాయలను అందచేశారు. అదే విదంగా వికారాబాద్ జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్, గాజీపూర్ స్థానిక సభ్యుడు మురళీ గౌడ్ కూడ వారికి చేదోడుగా రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. గ్రామంలో పేదలకు ఏ సమస్యలు వచ్చిన తప్పకుండా తమ వంతు సహకారం ఉంటుందని గలీ బాయ్స్ యూత్ సభ్యులు తెలియచేశారు.



పెద్దేముల్ మండల గాజీపూర్లో పాక్ సర్క్యూట్తో నష్టపోయిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచయేస్తున్న దృశ్యం.

## కంకల్ లో బడిబాట కార్యక్రమానికి శ్రీకారం....

### పాల్గొన్న డీఈవో రేణుక దేవి



**పూడుర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):ఎ**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడానికి కృషి చేయాలని డిఈఓ రేణుక దేవి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని కంకల్ ప్రాథమిక పాఠశాల బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, నాణ్యతతో కూడిన విద్యాబోధన అందుబాటులో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మౌలిక వసతుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.బడిబాట కరపత్రాలు ముద్రించడానికి సహకరించిన రాజు,సురేందర్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ రామ్ ముస్తా, ఉపాధ్యాయులు ఈశ్వరరావు, నాయుడు,ఈశ్వర్,రాజన్ తదితరులు పాల్గొన్నారు

## పూడుర్ మండల వాసికి సేవ రత్న అవార్డు....

**పూడుర్ ,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)**



: పేద ప్రజలకు అండగా ఉంటూ సమాజ సేవ చేస్తున్నందుకు తమకు సేవా రత్న అవార్డు వరించిందని బిజెపి మాజీ మండలాధ్యక్షులు నడుల వెంకటయ్య ముదిరాజ్ తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ సేవ రత్న అవార్డును రిటైర్డ్ జడ్జి సత్యనారాయణ మాజీ మంత్రివర్యులు శ్రీనన్నల చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీనితో తమపై మరింత బాధ్యత పెరిగింది అన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలో అందిస్తానని తెలిపారు.

## ఇంటర్ ఫలితాలు వచ్చేసాయి

### ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు

### టీజీఎమ్ఎస్ ప్రిన్సిపాల్ సరళ

**పూడుర్ ,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):**

ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు టీజీఎమ్ఎస్ ప్రిన్సిపాల్ సరళ శుభాకాంక్షలు తెలిపారు.వికారాబాద్ జిల్లా పూడుర్ మండల పరిధిలోని ఎనికెపల్లి ఆదర్శ పాఠశాల /ఇంటర్ కాలేజ్ విద్యార్థులు 55% ఉత్తీర్ణత శాతాన్ని సాధించినట్లు వెల్లడించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులు

కే.నవీన 948/1000 కే.వర్షిత రెడ్డి 933/1000 ఏ.తేజస్విని 913/1000 బైపిసి ద్వితీయ సంవత్సరం లో బి.అక్షయ 902/1000 ఎంపీసీ మొదటి సంవత్సరం లో టి యామిని వసుంధర 435/470 బైపిసి మొదటి సంవత్సరంలో కావ్య 394/440 టి.అక్షర 379/440 ఎం.తేజస్విని 366/440 విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు.పిల్లలకు అండగా ఉండాలని అన్నారు.



# దివంగత పట్లోళ్ల ఇంద్రారెడ్డి కి ఘన నివాళి

▶▶ తెలంగాణ రాష్ట్రం రూపుదిద్దుకున్న దారిలో పట్లోళ్ల ఇంద్రారెడ్డి పాత్ర మరువలేనిది ▶▶ బిఆర్ఎస్ బడంగ్ పేట్, మీర్ పేట్ అధ్యక్షులు పలువురు నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 22): ఉమ్మడి రాష్ట్ర మాజీ హోంశాఖ మంత్రి తెలంగాణ ఉద్యమ పోరాట యోధులు స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా మీర్ పేట్, బడంగ్ పేట్ బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇంద్రారెడ్డి ప్రతిమ కి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో ఆయన ఆశయాలను కొనసాగించాలని నేతలు తీర్మానించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి మాట్లాడుతూ... పట్లోళ్ల ఇంద్రారెడ్డి తెలంగాణ ఉద్యమంలో ముందుండి నడిచిన తొలి నాయకుల్లో ఒకరని, ఆయన బడుగు బలహీన వర్గాల కోసం చేసిన పోరాటం ఆదర్శవంతమైందని అన్నారు. నేటి తెలంగాణ రాష్ట్రం రూపుదిద్దిన దారిలో ఆయన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ బడంగ్ పేట్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలోని సబితా రెడ్డి నాయకత్వంలో ఇంద్రారెడ్డి ఆశయాల సాధనకు కృషి కొనసాగుతుందన్నారు. ప్రజలందరూ మౌన ప్రణామం ద్వారా తమ గౌరవాన్ని చాటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ గౌడ్ సిద్దాల బీరప్ప, మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాలరాజ్,మహిళ అధ్యక్షురాలు సునీత బాలరాజ్, సుర్విలత శేఖర్ గౌడ్, నాయకులు పెద్దబావి మహేందర్ రెడ్డి, సాంబశివ, మోహన్ నాయక్, సాలయ్య, కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు వివిధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): ప్రజా నాయకులు మాజీ మంత్రి స్వర్గీయ పట్టోళ్ళ ఇంద్రారెడ్డి 25 వ వర్ధంతిని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం గుడి మల్కాపూర్ పూల మార్కెట్ వద్ద ఇంద్రన్న విగ్రహానికి మార్కెట్ కమిటీ సభ్యులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళుర్పించారు. అనంతరం కౌకుంట్లలోని ఇంద్రారెడ్డిసమాధి వద్ద నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ అసోసియేషన్ చైర్మన్ బి.మహిపాల్ రెడ్డి, ఎల్.రంగారెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు కె.మధుసూధన్‌రెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, పాండు, కృష్ణ గౌడ్, జనార్ధన్‌రెడ్డి, నర్సింగ్‌రావు, లింగారెడ్డి, రవీందర్ గౌడ్ , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ రక్షిస్తుంది

## మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): కేంద్రంలో ఉన్న బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ రక్షిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణ నాయక్, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డిలు అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ పిలుపు మేరకు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం మంగళవారం కందుకూరు మండలం గూడూరు,కటికపల్లి, అన్నోజిగూడ, సరస్వతి గూడ గ్రామాలలో జైబాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఇంటింటి నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అణగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమాన పరిచారన్నారు. అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకరావడమే కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాల పల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, సురేందర్,ప్రశాంత్ కుమార్, నాయకులు సులేమాన్, మూల హన్మంత్‌రెడ్డి, సరికొండ పాండు, జగన్,డిల్లీ శ్రీధర్, సయ్యద్ అజీజ్, బుక్క పాండురంగారెడ్డి, జగన్, యాదయ్య, ఫయాజ్, అబ్దుల్, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణ,నవీన్, యాదయ్య, బాబు, జగదీష్, శ్రీనివాస్ గౌడ్, పెరుమల్ల శేఖర్, మీగడ యాదగిరి, నవీన్, నాయకులు పాల్గొన్నారు.

# ఆవాస్ యోజన పథకం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లలో పరిశీలన

★ప్రభుత్వ పథకాలన్నీ ప్రభుత్వ నెరవేర్చాలి

★ఎం.ఎం.సి బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 22): కేంద్ర ప్రభుత్వ ఆవాస్ యోజన పథకం రాష్ట్ర ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ లో అధికారులు నాయకులు ఎంక్వయిరీ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ మాజీ స్థానిక కార్పొరేటర్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో వార్డ్ ఆఫీసర్ సాయికిరణ్ లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ఎంక్వయిరీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బిక్షపతి చారి మాట్లాడుతూ... ఇప్పటికైనా ప్రభుత్వం ఎంక్వయిరీ అని కాలయాపన చేయకుండా లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించాలని ప్రజలకు ఇచ్చిన ప్రభుత్వ పథకాలన్నీ ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలలోనికి తీసుకువెళ్లి ప్రజలకు ప్రభుత్వం చేసిన మోసాలను వివరిస్తామని పేర్కొన్నారు. ప్రజలే ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే విధంగా చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దుర్గ, వార్డ్ ఆఫీసర్ సాయికిరణ్, నరేష్, వినయ్ కుమార్, లబ్ధిదారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించండి

★ కలెక్టర్ నారాయణ రెడ్డికి సీపీఎం మండల కమిటీ వినతి



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22) : మండలంలో నెలకొన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించడానికి మంచాలకు వచ్చిన కలెక్టర్‌ను సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రావుల జంగయ్య మాట్లాడుతూ.. మంచాల మండలంలో చాలా ఏళ్లుగా భూ సమస్యలు నెలకొని ఉన్నాయని, ధరణితో చట్టంతో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. ఇప్పటికైనా నూతనంగా తీసుకొచ్చిన భూ బారతి చట్టం ద్వారా అయినా మండలంలో నెలకొన్న భూ సమస్యలను త్వరిగతిన పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, ఆవుల యాదయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు అజయ్‌బస్ తదితరులు న్నారు.

# పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 22): ఇంద్రారెడ్డి 25 వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్‌లు తాండ్ర దేవేందర్, జంగయ్య మాజీ ఎంపీటీసీ సురేష్, ఆర్.సురేష్‌లు కలిసి మండలంలోని దాసర్లపల్లి పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు పండ్లు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం – ఆరుట్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్రారెడ్డి వర్ధంతి

మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22) : పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మాజీ మంత్రి, దివంగత నేత పటోళ్ల ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆరుట్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్రారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముచ్చర్ల వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీపీ జయమ్మ మల్లేష్, మండల అద్యక్షులు రాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, గ్రామశాఖ అద్యక్షుడు రావుల భాషయ్య, కార్యదర్శి దాసరమోని రమేష్, నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, సుంకరి పాండరీనాథ్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు కావలి శ్రీనివాస్, ఎద్మ నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగే వెంకటేష్, నాయకులు నూతనగంటి సదానందం, బత్తుల ఎల్లారెడ్డి, కొమురయ్య, కిషన్ నాయక్, కావలి బుగ్గరాములు, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, మాదగోని జంగయ్య గౌడ్, వెదిరే రమణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అద్యక్షుడు సికిందర్ రెడ్డి, మండల అద్యక్షుడు రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# అంసాన్ పల్లిలో సుద్ద అక్రమ తవ్వకాలు ...

**అక్రమ సుద్ద తవ్వకాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు విచారణ చేపట్టిన ఇన్చార్జీ ఎస్ఐ గిరి**

**పెద్దేముల్ , మేజర్ న్యూస్ (ఎప్రిల్ 22):** పెద్దేముల్ మండల తింసాన్పల్లి గ్రామ శివారులోని పట్టా భూమిలో ఇతరులు అక్రమ సుద్ద తవ్వకాలు చేశారంటు బాదితులు పెద్దేముల్ పోలీసులకు పిర్యాదు చేయడంతో మంగళవారం పెద్దేముల్ పోలీసులు విచారణ చేపట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల గోపాల్పూర్ గ్రామానికి చెందిన బోల్లం బిచ్చిరెడ్డి, రుద్రారం గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డిల్లు తింసాన్పల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 14లో ఎకరా 20 గుంటల భూమి గతంలో ఖరీదు చేశారు. ప్రస్తుతం అట్టి భూమిని ఇతర పంటలు వేసుకోని సాగు చేస్తున్నారు. పెద్దేముల్ మండలానికి చెందిన ఓ విలేకరితో పాటు పలువురు సర్వే నెంబర్ 14లో యజమానులకు తెలియకుండా రాత్రి రాత్రి యంత్రాలు పెట్టి అక్రమ సుద్దను తవ్వకాలు జరుపుతున్నారు. ఈ విషయం యజమానులకు తెలియడంతో వారిని పిలచి ఎందుకు తవ్వావు, ఎవరు తవ్వమన్నారని ప్రశ్నించారు. మళ్లీ తవ్వకాలు చేయరాదని, తవ్విన సుద్దను కూడ అక్కడి నుండి తరలించరాదంటు అక్రమ తవ్వకాలు చేసిన వారికి హెచ్చరించారు. అయిన వారి మాటలు వినకుండా మళ్లీ సుద్ధ అక్రమాలు జరిపి, అట్టి సుద్దను ఈ నెల 19 న రాత్రి సుద్ద ఫ్యాక్టరీలకు తరలిస్తుండగా భూమి యజమానులు అదే రాత్రి పెద్దేముల్ పోలీస్ స్టేషన్తో పాటు తాండూరు సుద్ద మైన్స్ కార్యాలయం అధికారులకు సమాచారం అందచేశారు. ఈ విషయం తెలియడంతో వెంటనే సుద్ద తరలింపును సుద్ద అక్రమ దారులు నిలపి వేశారు. దీంతో పట్టా భూమి యజమానులు మా పట్టా భూమిలో సుద్ద అక్రమ త వ్వకాలు జరిపారంటు సోమవారం రాత్రి లక్ష్మారెడ్డి కుమారుడు మైపాల్రెడ్డి పెద్దేముల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు మంగళవారం సాయంత్రం పెద్దేముల్ ఇన్చార్జీ ఎస్ఐ గిరితో పాటు పోలీస్ సిబ్బంది సంఘటన స్థలంకు వెళ్లి విచారణ జరిపారు. బిచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి వద్ద ఉన్న పట్టా పాస్బుక్లను చూసి పోలీసులు ఆచర్య పోయారు. పట్టా భూముల్లో కూడ ఇతరులు అక్రమ సుద్ద తవ్వకాలు జరుపడం ఎంత వరకు న్యాయ మన్నారు. అక్రమ తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయాలని బాదితులు పోలీసులను కోరారు. సుమారు 1500 నుండి 2000 వేల టన్నుల వరకు అక్రమ సుద్ద తవ్వకాలు జరిగాయని, అక్రమ సుద్ద తవ్వకాలు చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.






# పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి పోషక ఆహారం అందించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి...

## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(ఏప్రిల్ 22):**



పోషణలోపం ఉన్న పిల్లలను గుర్తించి పోషక ఆహారంను అందించేలా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో ఏప్రిల్ 8 నుండి 22 వరకు నిర్వహించే పోషణాపక్షం ఆరోగ్య ముగింపు ఉత్సవాల్లో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... పోషణలోపం ఉన్న పిల్లలను గుర్తించి పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషక ఆహారం కార్యక్రమంలో నమోదుచేసి వారి పోషణ స్థితిని మెరుగుపరిచే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పోషణ పక్షంలో భాగంగా ముఖ్యంగా మొదటి 1000 రోజుల పిల్లల ఆరోగ్య ప్రాముఖ్యతపై తెలియజేయాలని తెలిపారు. పోషణ ట్రాకర్ ఆప్ లో నమోదు చేసుకునే విధంగా లబ్దిదారులకు సూచించి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించే విధంగా జీవనశైలిలో మార్పులు తీసుకొచ్చేందుకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని తగ్గించడం ద్వారా పిల్లలు, గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు ఈ ఉత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార అవసరాలను ఆహార పదార్థాల శక్తి , ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచాలని స్పీకర్ అధికారులు సూచించారు. ఈ ఉత్సవాల భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో ఫ్రీ స్కూల్ సంసిద్ధత కార్యకలాపాల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు ప్రశంసా పత్రాలను స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు అంగన్వాడీలలో అందించే పోషక ఆహార పదార్థాలను తయారుచేసి స్టాళ్ల ద్వారా ప్రదర్శించారు. వీటిని పరిశీలించిన సభాపతి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఇంచార్జ్ డిడబ్ల్యుఓ జయసుధ, సిడిపిఓలు రజిత, వెంకటేశ్వరమ్మ, కాంతారావు, మెహరున్నీసా బేగం, ప్రవీణ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచిన ఇంద్రారెడ్డి....

**స్వర్గీయ పి.ఇంద్రా రెడ్డి 25 వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన సిటీ కేబుల్ ఎండి గొట్టిగ నరసింహారెడ్డీ (బాబన్న)....**

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):ఐ** తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామంలో మాజీ హోం శాఖ మంత్రి, బీద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ పి. ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి మంగళవారం సిటీ కేబుల్ ఎండి, ఇంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గట్టిగ నర్సింహారెడ్డి(బాబు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గొట్టిగ నరసింహారెడ్డి మాట్లాడుతూ... స్వర్గీయ ఇంద్రారెడ్డిని ప్రతి ఒక్కరు చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటున్నారంటే అందుకు ఇంద్రారెడ్డి చేసిన సేవలు బీద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నాయని అన్నారు. ఇంద్రారెడ్డి పేద ప్రజలతో మమేకమై, నిస్వార్ధంగా సేవ చేశారని, అందుకే వారు ఇంద్రారెడ్డిని చిరస్థాయిగా గుండెల్లో పెట్టుకుంటారని పేర్కొన్నారు. ఎలాంటి కల్మషం లేకుండా నేటికీ ఇంద్రారెడ్డిని ప్రజలు గుర్తుపెట్టుకుంటున్నారని గుర్తు చేశారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం ఎంత కష్టమైనా ముళ్లబాట అయినా తమ వంతు సాయశక్తుల కృషి చేస్తామన్నారు. 1985 లో కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నాపరాతి గనులు కొందరి గుత్తాధిపత్యంలో ఉండేవి అని వాటిని గని కార్మికుల జీవనోపాధికై నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తో మాట్లాడి కోటబాస్పల్లి లోని సర్వే నంబర్ 116, మల్కాపూర్ లోని సర్వే నంబర్ 15లో మొత్తం 338-18 ఎకరాల భూమిని కార్మికులకు దారదత్తం చేసిన మహానీయుడు స్వర్గీయ పి.ఇంద్రారెడ్డి అని అన్నారు. నేడు ప్రస్తుతం ప్రపంచంలోనే తాండూరు నాపరాతికి ఉన్న గుర్తింపుతో పాటు లక్షలాదిమంది ఎక్కడినుండో వచ్చి ఇక్కడ స్థిరపడ్డారంటే అందుకు కారణం కేవలం ఇంద్రారెడ్డి అని అన్నారు. అటువంటి నాయకుడు 25 సంవత్సరాలు గడిచిపోయిన మన మధ్య లేకున్నా ఆయనను ప్రస్తుతం గుర్తు చేస్తున్నామంటే ఆయన చేసిన సేవకే గుర్తింపు లభించిందని అన్నారు. ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం మనం కూడా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిగ రాజశేఖర్ రెడ్డి, పిఆర్టియు నాయకులు జినుగుర్తి యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు నాగప్ప,విజయ సారథి, శ్రీనివాస్ వివి రెడ్డి, గ్రామ యువకులు బురానోద్దీన్, విగ్నేష్, గౌసోద్దీన్ తాండూరు మండలం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కురువ రాజు, కొండన్ రవి, నర్సింలు, బాలరాజ్ , సాయప్ప, సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఇంద్రారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కోటభాస్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు.



# పెద్దేముల్ ప్రభుత్వ కళాశాలల్లో మొదటి సంవత్సరంలో 50 మందికి 12 మంది పాస్......

## రెండో సంవత్సరంలో 45 మందికి 19 మంది పాస్

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22):** పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మొదటి సంవత్సరంలో 50 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 12 మంది విద్యార్థులు పాసయ్యారు. అదే విదంగా రెండో సంవత్సరంలో 45 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ అందుల్లో 19 మంది విద్యార్థులు ఉత్తీరత సాధించినట్లు కళాశాల సిబ్బంది తెలిపారు. పెద్దేముల్ కళాశాలల్లో ఉత్తీర్ణ శాతం తగ్గడంతో విద్యార్థుల తల్లి తండ్రులు మండి పడుతున్నారు.



# భూభారతి చట్టంతో భూ సమస్యలు తీరుతాయి

## భూ బాధితులకు న్యాయం జరుగుతుంది : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 22): నిరుపేదల సంక్షేమ కోసం పేద రైతుల సమస్యలు తీర్చడం కోసమే భూభారతి చట్టం తీసుకువచ్చామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్ లో భూభారతి చట్టం 2025 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...ధరణితో ఎంతో మంది నిరుపేద రైతులకు అన్యాయం జరిగిందని వారికి న్యాయం చేయడం కోసమే భూభారతి పేదల పక్షాన నిలిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. భూభారతితో నిరుపేదల సమస్యలన్నీ క్షేత్రస్థాయిలోనే పరిష్కారం జరగనున్నాయని పేర్కొన్నారు. ధరణితో సంపన్నులకు లబ్ధి చేకూరిందని, కష్టపడ్డ ఏ ఒక్క రైతుకు ధరణితో న్యాయం జరగలేదని పేర్కొన్నారు.10 సంవత్సరాల కాలంలో ధరణితో కెసిఆర్ ప్రభుత్వం రోడ్లకు, చెట్లకు గుట్టలకు రైతుబంధు ఇచ్చి మోసం చేశారని ఆవేదన చెందారు. తప్పు చేసిన వారికి శిక్ష ఎప్పటికైనా తప్పదని హెచ్చరించారు. స్వార్థం కోసం ఈ ప్రాంతాన్ని ఫార్మా సిటీతో స్మశానం చేయాలనుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఫార్మాసిటీ రద్దు చేసి ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని, రాబోవు భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని ఫ్యూచర్ సిటీ లో మంచి విద్య సంస్థలు, క్రీడా మైదానాలు, హైదరాబాద్ సికింద్రాబాద్ హైటెక్ సిటీకి మించిన నగరం ఇక్కడ ఏర్పాటు చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఫ్యూచర్ సిటీ అద్భుత నగరంగా మారనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అనంతరెడ్డి, తాసిల్దార్ అయ్యప్ప, ఏఎంసీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, పిఏసిఎస్ జిల్లా చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, అమృత సాగర్, ఎంపీటీసీలు లక్ష్మీపతి గౌడ్, అరవింద నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగళ్ల జోగి రెడ్డి,వరికుప్పల సుధాకర్ , నేర్రె శ్రీశైలం, నేర్రే భాష,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేడు- చౌదరి గూడెం మండలములో రోజు రోజుకు పెరుగుతున్న బిసి సైన్యం..

**- ఇందిరానగర్‌లో బీసి సేన మహిళా గ్రమకమిటి నియామకం**

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్:23): మండల పరిధిలోని ఇందిరానగర్ లో మంగళవారం నాడు మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బి సి సేన అధ్యక్షుడు బర్లకృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా బి సి సేన ఉపాధ్యక్షుడు పసుపుల ప్రశాంత్ లు పాల్గొన్నారు. కృష్ణ యాదవ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళల నాయకత్వాన్ని బాగా ప్రతిఒక్కరు ప్రోత్స ఇంచాలని ఆయన తెలిపారు. ప్రతి అక్కా, చెల్లిని నాయకత్వ లక్షణాలను అవగాహన కల్పించా లని ఆయన తెలిపారు. మహిళా మణులను అన్నిరంగాలలో రాణించాలని ఆయన అన్నారు. బి సి సామాజిక వర్గం లో అద్భుతమైన మార్పు తేస్తరన్నారు. ప్రతి బి సి మహిళల ను చేయితన్య పర్చాలని ఆయన అన్నారు. అనంతరము పసుపు ల ప్రశాంత్ మాట్లాడుతూ చౌదరి గూడెం మండల పరిధిలోని ఇందిరానగర్ గ్రామ బి సి మహిళా కమిటీ ఏర్పడటం ఈ గ్రామ మహిళల పట్ల నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మహిళలు, సామాజికంగా, రాజకీయంగా మరింత పరిపుష్టి గా ముందుకు రావడ నికి బి సి సేన వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జీవూ సుధాకర్, యువ జన జిల్లా కార్యదర్శి దేశముని శివ, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కతి చెంద్రశేకర్, తుం పల్లి బోయ రామచంద్రయ్య, పిర్జాపుర్ నర్సింలు, మంగలి శేకర్, తాలూకా మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, జక్కుల జలజ, టౌన్ అధ్యకషురాలు కాటం భాగ్యలక్ష్మి, సుగిరి శారద, చెరుకు మమత, మండల అధ్యకషుడు మేకల వెంకటేష్, తాలూకా అధ్యక్షుడు పలాధి శ్రీనివాస్ హాజిపల్లి గ్రామ అధ్యకషురాలు సింగారం సరళ తదితరులు పాల్గొన్నారు.

జిల్లేడు- చౌదరి గూడెం మండల ము లో రోజు రోజు కు పెరుగుతున్న బి సి సైన్యం..
- ఇందిరానగర్ లో బీ సి సేన మహిళా గ్రమకమిటి నియామకం.
జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్:23): మండల పరిధిలోని ఇందిరానగర్ లో మంగళవారం నాడు మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



జాతీయ బి సి సేన అధ్యక్షుడు బర్లకృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా బి సి సేన ఉపాధ్యక్షుడు పసుపుల ప్రశాంత్ లు పాల్గొన్నారు. కృష్ణ యాదవ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళల నాయకత్వాన్ని బాగా ప్రతిఒక్కరు ప్రోత్స ఇంచాలని ఆయన తెలిపారు. ప్రతి అక్కా, చెల్లిని నాయకత్వ లక్షణాలను అవగాహన కల్పించా లని ఆయన తెలిపారు. మహిళా మణులను అన్నిరంగాలలో రాణించాలని ఆయన అన్నారు. బి సి సామాజిక వర్గం లో అద్భుతమైన మార్పు తేస్తరన్నారు. ప్రతి బి సి మహిళల ను చేయితన్య పర్చాలని ఆయన అన్నారు. అనంతరము పసుపు ల ప్రశాంత్ మాట్లాడుతూ చౌదరి గూడెం మండల పరిధిలోని ఇందిరానగర్ గ్రామ బి సి మహిళా కమిటీ ఏర్పడటం ఈ గ్రామ మహిళల పట్ల నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మహిళలు, సామాజికంగా, రాజకీయంగా మరింత పరిపుష్టి గా ముందుకు రావడ నికి బి సి సేన వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జీవూ సుధాకర్, యువ జన జిల్లా కార్యదర్శి దేశముని శివ, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కతి చెంద్రశేకర్, తుం పల్లి బోయ రామచంద్రయ్య, పిర్జాపుర్ నర్సింలు, మంగలి శేకర్, తాలూకా మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, జక్కుల జలజ, టౌన్ అధ్యకషురాలు కాటం భాగ్యలక్ష్మి, సుగిరి శారద, చెరుకు మమత, మండల అధ్యకషుడు మేకల వెంకటేష్, తాలూకా అధ్యక్షుడు పలాధి శ్రీనివాస్ హాజిపల్లి గ్రామ అధ్యకషురాలు సింగారం సరళ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఎస్ ఆర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు



చందానగర్,మేజర్ న్యూస్ : నేడు విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో ఎస్ ఆర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు సత్తా చాటారు. అద్భుతమైన ఫలితాలతో నెంబర్ 1 స్థానంలో నిలిచారు. ఎంపీసీ లో ఫస్ట్ ఇయర్ లో 470 మార్కులకు గాను 468 మార్కులను ఆరుగురు విద్యార్థులు సాధించారు. 468 మార్కులతో లక్ష్మి ప్రసాద్, పి అశ్రీత, రక్షిత, శృఎతి, సహస్ర, స్నిగ్ధతో పలువురు సాధించారు. బైపీసీలో 440 మార్కులకు గాను 438 మార్కులతో శ్రీనిత, 437 మార్కులతో మధురిమా సత్తా చాటారు. లో 500కు గాను 496 మార్కులతో వికాస్ కుమార్, సిఇసి లో 500కు 491 మార్కులతో రాశి కుమారి అగ్రస్థానంలో నిలిచారు. ఇంటర్ సెకండ్ ఇయర్ లో బైపీసీలో 1000 మార్కులకు గాను 994 మార్కులతో ఏ వైశాలి, ఎంపీసీ లో 1000 మార్కులకు గాను 993 మార్కులతో హర్షిని, ప్రజ్వలిత రెడ్డి, పి. మృఎదుల మొదటి స్థానం లో నిలిచారు. ఎం ఇ సి లో 1000 మార్కులకు గాను 983 మర్కు తో మనీషా సిర్వి, లో 1000 మార్కులకు గాను 981తో తబస్సుబు మొదటి స్థానం ను సాధించారు. పటిష్టమైన అకాడమిక్ ప్రరణాళిక, విద్యార్థుల నిర్విరామ కృఎషి, తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల ప్రోత్సాహమువలన ఈ ఫలితాలు సాధ్యం అయ్యాయి అని ఎస్సా ర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల ప్రతినిధులు తెలిపారు.అదేవిధంగా 19-04-2025 రోజు ప్రకటించిన ృా 48 (. ), 60 (. ), 246 (.ృా) , 299 (. ), 528 ( , 647 (. ), 740 (. ) ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తి గత శ్రద్ధ చక్కని ప్రణాళిక వలన ఈ ఫలితాలు కేవలం కొంత మంది విద్యార్థులకు పరిమితం కాలేదన్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్ ఏ సంతోష్ రెడ్డి, డిజిఎం బీ భగవాన్ రెడ్డి, అకాడమీక్ డైరెక్టర్ కే శ్రీనివాస్, జోనల్ ఇంచార్జి నరేష్ చౌదరి, డిన్ కృఎష్ణారెడ్డి, ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

**బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): మాజీ హోంమంత్రి ఇంద్రారెడ్డి నేటి యువతకు ఆదర్శనీయుడని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇంద్రారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఇంద్రారెడ్డి సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఇంద్రారెడ్డి చేసిన మరిచిపోలేదన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజా సేవకు అంకితమై పని చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాగరి విష్ణువర్ధన్, బక్కని సాయి, ధారా వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డి, ఎం.రవీందర్, బ్యాగరి విక్రమ్, హనుమాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి వివిధ విభాగ అధికారులతో సమీక్ష సమావేశం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 22): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి వివిధ విభాగాల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి ఇంజనీర్ విభాగ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల మీద పరివేక్షణ, పరిశీలన ఎలా ఉన్నది అని తెలుసుకోవడానికి కార్యాలయంలో వివిధ శాఖల విభాగాలతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు... అభివృద్ధి పనులకు ప్రతి అదికారి, ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి. సరస్వతి, మేనేజర్ నాగేశ్వరరావు, డి. ఈ వెంకన్న, ఇంజనీర్ వినిల్ కుమార్ గౌడ్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అరుణ, ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అర్హుల ఎంపికకు అధికారుల నియామకం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు సూచించిన మండలాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేయనున్నట్లు ఆమనగల్ ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదేశానుసారం ఆయన కోట కింద ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇచ్చిన లిస్ట్ ఆధారంగా ఈనెల 22.04.2025 నుంచి ప్రతి ఊరిలో లబ్ధిదాలను గుర్తించేందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పరిశీలించడం జరుగుతుందన్నారు. అర్హుల ఎంపీకకు సంబంధించిన జాబితాను మండల కార్యాలయానికి అందజేయడం జరుగుతుందని జాబితాను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా ఈనెల 30.04.2025 లోపు క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు రిపోర్ట్ అందించాల్సింది గా ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలిపారు.22 నుంచి మండల అధికారుల పర్యటన 22న చింతలపల్లి, 25న చెన్నంపల్లి, 26న శంకర్ కొండ లో ఎంపీఓ వినోద పర్యటిస్తారని 24న కోనాపూర్, 23న రామ్ నుంతల, 26న సింగంపల్లిలో శరత్, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, 26న ఆకుతోటపల్లి, 23న సీతారాం నగర్ తండా, 27న శెట్టి పల్లి లో అభిషేక్, ఏ ఈ పి ఆర్, 23న మంగళపల్లి, 25న మేడిగడ్డ, 26న పోలేపల్లి, 28 కొత్త కుంట తండా లో తిరుపతయ్య ఏఈ మైనర్ ఇరిగేషన్ పర్యటించడం జరుగుతుందని ఎంపీడీవో కుసుమ మాధురి వివరించారు.

# మా భూములకు హద్దులు చూపిస్తే తొలగించిన ఎమ్మార్వో..!

**రాంపల్లి దాయర రైతుల ఆందోళన - కలెక్టర్‌కు వినతిపత్రం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఏప్రిల్,22): "పట్టా భూమికి హద్దులు చూపిస్తే, కీసర ఎమ్మార్వో అశోక్ కుమార్ వచ్చి వాటిని తొలగించేశాడు!" అంటూ రాంపల్లి దాయర గ్రామానికి చెందిన రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఈ విషయమై మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.రైతుల తెలిపిన ప్రకారం, సర్వే నెం. 617లో వారికి సుమారు 13.02 ఎకరాల భూమి ఉండగా, పక్కనే 618 సర్వే నెం. లో ప్రభుత్వ భూమి ఉంది. ఇరు భూముల మధ్య హద్దులు స్పష్టంగా చూపించాలని వారు సర్వే అధికారులకు దరఖాస్తు చేయగా, అధికారుల సర్వే అనంతరం హద్దు రాళ్లు మండల సర్వేయర్ సునీత సమక్షంలో పెట్టారు. కానీ అనంతరం ఎమ్మార్వో అశోక్ కుమార్ జోక్యం చేసుకుని వాటిని తొలగించాడని రైతులు ఆరోపిస్తున్నారు.

"వాస్తవానికి పక్కవారు ఫిర్యాదు చేశారన్నది నెపం మాత్రమే. అసలు ఎమ్మార్వో మాకు సాయం చేయాల్సిందిపోయి, లాలూచీకి లోనై అడ్డంకులు సృష్టిస్తున్నాడు" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుడిసెలు వేసుకున్న వారితో కుమ్మక్కై, హద్దులను ఎత్తివేశారని ఆరోపించారు. సర్వే నెం. 618లో కొలతలు పూర్తైనా హద్దులు నిర్ణయించకుండా వుంచడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. "పక్క భూమిదారులతో మాకు సమస్య లేదు, కానీ మా హక్కు భూమిని మాత్రం పరిరక్షించాలి" అని వారు స్పష్టం చేశారు.

తహసీల్దార్ అశోక్ కుమార్ స్పందన:లి ఈ వివాదంపై కీసర తహసీల్దార్ అశోక్ కుమార్ స్పందిస్తూ... "సర్వే మొదట రైతుల పక్షాన జరిగినా, గ్రామంలో రైతులు అడ్డు చెప్పడంతో ఒకసారి మండల సర్వేయర్‌తో, మరొక్కసారి డివిజన్ సర్వే ఇన్‌స్పెక్టర్‌తో సర్వే చేయించాం.పిర్యాదు చేసిన వారు సంతృప్తికరంగా లేకపోవడంతో,అతి త్వరలో ఈసారి అసిస్టెంట్ డైరెక్టర్ (ఏ.డి.) సర్వేను కోరాం. తప్పనిసరిగా నిజమైన, పారదర్శకమైన సర్వే జరిపించి, రైతుల భూమి రైతులకు, ప్రభుత్వ భూమి ప్రభుత్వానికి చెందేలా, నా వంతు విధులను న్యాయంగా నిర్వహిస్తాను" అని ఆయన మీడియాకు పేర్కొన్నారు.అలాగే నేను ఒక తహశీల్దార్ ను ఎవరి పక్షాన ఉండను,రికార్డ్ ప్రకారం భూములను పారదర్శకంగా ఎవరికి చెందాలో వారికే చెందేలా చట్టప్రకారం వ్యవహరిస్తానని పేర్కొన్నారు.

కలెక్టర్ మాకు న్యాయం చేయాలి: రైతులు

తమ భూములకు,ప్రయివేటు భూములకు ప్రభుత్వ రక్షణ ఉండాలని, గతంలో చేసిన సర్వేలు పట్టించుకోకుండా హద్దులను తొలగించిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని రైతులు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. తక్షణ విచారణ చేసి తమకు న్యాయం చేయాలని రాంపల్లి దాయార రైతులు కోరుతున్నారు.జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన వారిలో కామసాని. సుధాకర్ రెడ్డి, రామిడి. శ్రీనివాస్ రెడ్డి, జి. వెంకట్ రెడ్డి, రామిడి. రాజి రెడ్డి, కే. శ్రీనివాస్ రెడ్డి, కామసాని బాల్ రెడ్డి, రామిడి సంజీవ రెడ్డి, రమేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగిలో రెచ్చిపోతున్న అక్రమార్కులు

**- కోర్టు పరిధిలో ఉన్న భూముల్లో అక్రమ నిర్మాణాలు - చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి పద్మ శ్రీ గార్డెన్‌ను ఆనుకొని ఉన్న స్థలంలో అక్రమ నిర్మాణదారులు రెచ్చిపోతున్నారు. తమకు తోచిన విధంగా అక్రమంగా నిర్మాణాలను చేపడుతున్నారంటూ ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. దళితుల భూమిలో బడా వ్యాపారులు జులు చేస్తుండటంతో స్థానికంగా ప్రజలు న్యాయం చేయాలని కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలు వెంటనే నిలిపివేయాలని నార్సింగి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చినా బేఖాతరు చేస్తూ బరితెగించి నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికంగా ప్రజలు మండిపడుతున్నారు. ఓ పక్క 111 జీవో, మరో పక్క బఫర్ జోన్ అయినా లెక్క చేయకుండా నిర్మాణాన్ని చేపట్టడం పట్ల స్థానికుడు దార్గుపల్లి శ్రీకాంత్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోర్టు పరిధిలో ఉన్న స్థలంలో టెన్నిస్ కోట్ నిర్మాణ ం చేపట్టడం పట్ల అభ్యంతరం తెలిపారు. సర్వే నెంబర్ 225/ఏఏ, 226/ఏ లోని భూమి తమకు వారసత్వంగా వస్తుందన్నారు. ఈ స్థలాన్ని తమ కుటుంబ సభ్యుల సంతకాలు లేకుండానే అమ్మివేశారని, ఈ విషయాన్ని కోర్టులో 2008 లో సవాల్ చేశామన్నారు. కోర్టు పరిధిలో ఉన్న స్థలంలో నిర్మాణాలు చేపట్టడమే కాకుండా తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థలంలో బడా వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకుల అండదండలతో సదరు నిర్మాణదారుడు రెచ్చిపోతున్నాడని అన్నారు. తాము పేద దళిత రైతు బిడ్డలని తమకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. లేని పక్షంలో నిర్మాణ స్థలంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ



విషయాన్ని నార్సింగి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు కేసు వివరాలు తెలుపుతూ ఫిర్యాదు చేశామని అన్నారు. అధికారులు ఈ మేరకు స్పందిస్తూ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశామని, అయినా నిర్మాణదారుడు వాటిని బేఖాతరు చేస్తున్నట్లు తెలిపారు.

# మీర్ పేట్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫలితాలు




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 22): మీర్ పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ ఫలితాలు కాలేజ్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి పత్రిక ప్రకటనకు విడుదల చేశారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిర్ల హిల్స్ కాలనీలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ ఫలితాలు 43 శాతం ద్వితీయ ఫలితాలు 46 శాతంతో విద్యార్థులు ప్రతిభ సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... మా కాలేజీలో నాలుగు గ్రూపులు ఎంపీసీ, బై పి సి,సి ఇ సి, ఎం ఎల్ టి కోర్సుల్లో 299 మంది విద్యార్థి విద్యార్థులు (బాలికలు బాలుర్లు) కళాశాలలో ఉన్నారనీ పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ విద్యార్థులు నాలుగు కోర్సుల నుండి ఎంపీసీలో 40 మందికి 20 మంది 50 శాతం ఉత్తీర్ణ సాధించారు. బైపీసీలు 31 మందికి 8 మంది 26 శాతం ఉత్తీర్ణతో అదేవిధంగా సిఇసి 71 మందికి 28మంది 39 శాతం విద్యార్థులు ఎం ఎల్ టి కోర్సులో 45 మందికి 25 మంది 56 శాతం ప్రతిభ సాధించారు.




ఇంటర్మీడియట్ ద్వితీయ విద్యార్థులు 34 కి 16 మంది 47శాతం, 11 కు ముగ్గురు 27 శాతం, 47కు 22 మంది 47 శాతం పొందారు. ప్రథమ విద్యార్థులు అన్ని గ్రూపులలో 81/188 మందికి 43 శాతంతో ద్వితీయ విద్యార్థులు అన్ని గ్రూపులలో 56/111 మందికి 46శాతం ఉత్తీర్ణ సాధించారని తెలిపారు.

# సత్తా చాటిన ఆదర్శ కళాశాల విద్యార్థులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) : చేవెళ్ల ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటారు. ప్రథమ సంవత్సరం విభాగంలో ఈ.శృతిలయ (ఎంపీసీ 468/470), గాయత్రి(ఎంపీసీ 465/470),చందన (ఎంపీసీ 462/470), జె.వర్ష(ఎంపీసీ 448/470), మధువర్ధన్ (ఎంపీసీ 448/470), కె.భార్గవి (ఎంఈసీ 492/500), సి.స్పందన (బైపీసీ 417/440), ఎం.అక్షయ్ (బైపీసీ 411/440),జి.హర్షిత (సీఈసీ 490/500), వై.భార్గవి (సీఈసీ 471/500), ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎంపీసీలో సర్భాజిత్ (974/1000), శ్రావణి (949/1000), బైపీసీలో కె.ఉషాశ్రీ (972/1000), డి.స్వాతి (962/1000), ఎం.ఆశ్విత (941/1000), సీఈసీలో నజీయా (942/1000), సదియాబేగం (934/1000), ఆర్.స్రవంతి (930/1000), వై.స్పందన (933/1000), వై.దీపిక (912/1000), ఎం.గాయత్రి (910/1000) సత్తా చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# శంకర్పల్లిలో ఘనంగా ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) స్వర్గీయ ఇంద్రారెడ్డి ప్రజల కోసమే అహర్నిశలు కష్టపడే వారని ఇంద్రారెడ్డి తనయుడు, పట్లోళ్ల కళ్యాణ్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున శంకర్పల్లిలోని స్థానిక చౌరస్తాలో ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా , ఇంద్రారెడ్డి విగ్రహానికి మండల నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఇంద్రారెడ్డి ఎప్పుడు ప్రజల కోసమే ఆలోచించే వారని అన్నారు. ప్రతిరోజు ప్రజల మధ్య ఉండి, ప్రజల కష్ట సుఖాలు తెలుసుకునే వారని తెలిపారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి అడుగుజాడల్లో తాము కూడా నడుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అఘోరి అరెస్టు....

**ఉత్తరప్రదేశ్‌లో అఘోరీని పట్టుకున్న మోకిలా పోలీసులు.....**



శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) గత కొన్ని రోజులుగా సోషల్ మీడి యాలో చెక్కర్లు కొడుతున్న అఘోరిని మోకిలా పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నట్లు సమాచారం. మోకిలా పోలీసులు గత కొన్ని రోజులుగా అఘోరి గురించి గాలిస్తుండడంతో, ఉత్తరప్రదేశ్లో అఘోరి (అల్లూరి శ్రీనివాస్) ను ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. గత కొన్ని రోజుల కింద శంకర్పల్లి మండలం ప్రగతి రిసార్ట్లో నివాసముంటున్న ఓ మహిళ అఘోరి తనను పూజల పేరుతో మోసం చేసి లక్షలు కాజేశారని, ఫిబ్రవరి 25వ తేదీన ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న మోకిలా పోలీసులు దర్యాప్తు చేశారు. ఎట్టకేలకు ఉత్తరప్రదేశ్లో అఘోరిని పట్టుకొని మోకిలా పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారిస్తారని సమాచారం. పోలీసుల విచారణలో మరికొన్ని విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.